Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 185 పేజీలు 8 వెల : 5 గురువారం 15 జనవరి 2026






2లో..

## పండగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

ఆనందం వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘాలు



2లో..

## పల్లెల్లో అంతటా సంక్రాంతి శోభ

కూటమి రాకతో పల్లెల్లో ప్రశాంత జీవనం

డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

# భోగి వేడుకల్లో చంద్రబాబు కుటుంబం

సంప్రదాయ ముగ్గుల పోటీలు..ఎడ్ల బండ్లపై ఊరేగింపు

స్థానిక చిన్నారులకు ఆటల పోటీలు..పాల్గొన్న దేవాన్ష్

గంగిరెద్దుల విన్యాసాలతో సందడిగా నారావారి పల్లె



కుప్పం: సంస్కృతి, సంప్రదాయలు చాటి చెప్పేలా నారావారిపల్లిలో భోగి పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా పాల్గొంటున్నారు. వరుసగా రెండోరోజు తన స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల్లో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు భార్య భువనేశ్వరితో సహా కుటుంబసభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఇక బుధవారం భోగి పండగ వేళ.. సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్వినీ, శ్రీభరత్ దంపతుల పిల్లలు ఎద్దుల బండిలో ఊరేగారు. ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై వారు వారంతా అటుఇటు తిరిగారు. దేవాన్ష్‌తోపాటు శ్రీభరత్ దంపతుల చిన్నారులు సైతం ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలందరికీ చేతులు ఊపుతూ ఎద్దుల బండిలో తిరిగారు. అనంతరం ఈ ఎడ్ల బండి దిగి.. స్థానికంగా ఉన్న చిన్నపిల్లకు వీరు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల్లో ఆనందం వెల్లువిరిసింది. తన స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజులపాటు వీరు స్వగ్రామంలోనే ఉండి.. సంక్రాంతి సంబరాలు జరుపుకోనున్నారు. మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఏర్పాటు చేసిన.. ముగ్గుల పోటీలను సీఎం సతీమణి నారా భువనేశ్వరితోపాటు నారా బ్రాహ్మణి పరిశీలించారు. లాగే చిన్నారులకు ఆటల పోటీలు.. మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్ ÷ట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భారీగా బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామస్తుల నుంచి అర్జీలను సీఎంతోపాటు ఆయన తనయుడు, మంత్రి నారా లోకేశ్ స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి తండ్రి తనయులు భరోసా ఇచ్చారు. ఇక మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాలుగు రోజులపాటు ఈ సంబరాల్లో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.





2లో..

## ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు

తెలుగు రాష్టాల్లో సంక్రాంతి సందడి

భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు

ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు

ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి



## మోడీ సంక్రాంతి, మాఘబిహు శుభాకాంక్షలు



## ఉత్సాహంగా సాగిన కైట్ ఫెస్టివల్

## జర్నలిస్టుల అరెస్టు దారుణం

విచారణ జరిగే లోపే అరెస్టులు ఎందుకు

రేవంత్ రెడ్డిలో భయం నాటుకుందేమో

మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2లో..

## శబరిగిరులపై మకరజ్యోతి దర్శనం

మార్మోగిన స్వామి శరణం నామస్మరణం

పులకించిపోయిన అయ్యప్ప భక్తులు



2లో..




## రిజిస్ట్రేషన్ రుసుము .. తీగ లాగితే.. కదులుతున్న డొంక...!

తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్ల పత్రపై అనుమానాలు

కూపీ లాగుతున్న అధికారులు

హైదరాబాద్: ధరణి పోర్టల్ ప్రారంభం నుంచి ఎన్ని లావాదేవీల్లో ఇలాంటి పొరపాట్లు జరిగి ఉంటాయనే దానిపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రూ.వందల కోట్ల విలువైన భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో మాత్రం రుసుం మొత్తంలో నామమాత్రంగా 1శాతం చెల్లించినా లావాదేవీలు పూర్తయ్యాయి. సాఫ్ట్‌వేర్‌లో లోపాలు ఉంటే... దస్త్రాలను ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్లు మిన్నకున్నారు. 2020లో ప్రైవేటు సంస్థ ద్వారా ప్రారంభమైన ధరణి నుంచి ప్రస్తుత భూభారతి వరకు... అనేక సాంకేతిక లోపాలు కనిపించడం గమనార్హం. జనగామలో వెలుగుచూసిన సాగు భూముల రిజిస్ట్రేషన్ ఈ-చలానా చెల్లింపుల్లో మోసం వ్యవహారంలో రోజురోజుకు అనేక కొత్త విషయాలు బహిర్గతం

# అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం



2లో..

రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్



2లో..

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

## జర్నలిస్టుల అరెస్టు దారుణం

హైదరాబాద్: తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికమని తెలిపారు. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఇంకా విచారణ జరుపుతూనే ఉందని.. ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా? అని నిలదీశారు. అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేశారు.

## శబరిగిరులపై మకరజ్యోతి దర్శనం

తిరువనంతపురం: శబరిగిరులపై మకర జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణల మధ్య మకర జ్యోతిని అయ్యప్ప మాలధారణలో ఉన్న స్వాములు భక్తి తన్మయత్వంతో దర్శించుకున్నారు. జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల మధ్య మకర జ్యోతి దర్శనమిచ్చింది. అయితే ఈ సారి మకరవిలక్కు ఉత్సవాలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.

కేరళ హైకోర్టు ఆదేశాలతో దర్శన కోటాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులు పక్కాగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ మకర దర్శనం కోసం సన్నిధానం, పంబ, శబరిమల కొండ, నీలిమల ప్రాంతాలు అయ్యప్ప స్వాములతో కిక్కిరిసిపోయాయి. దాంతో బుధవారం ఉదయం 10గంటల తర్వాత పంబ నుంచి సన్నిధానానికి భక్తులను అనుమతించ లేదని సమాచారం. పంచగిరులు.. నీలిమల, కరిమల, శబరిమల, అప్పాచిమేడు, అలుదామేడు ప్రాంతాల్లో ఈ దివ్య జ్యోతి దర్శనం స్పష్టంగా కనిపించింది. దాంతో ఆయా ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. శబరిమలలో సంక్రాంతి పండగ వేళ.. పంచగిరులపై మకరవిలక్కు (మకర జ్యోతి)గా అయ్యప్ప స్వామి వారు దర్శనమిస్తారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. గత కొన్ని శతాబ్దాలుగా ఈ ఆచారం కొనసాగుతోంది. దాంతో లక్షలాది మంది భక్తులు శబరిమలకు మకర సంక్రాంతి వేళ.. తరలివస్తారు. మరోవైపు ఈ రోజు అంటే.. బుధవారం మధ్యాహ్నం 3.13 గంటల నుంచి మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రారంభమైంది. దీంతో స్వామివారికి మేల్ శాంతుల పేరిట తంత్రిలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇక జనవరి 12వ తేదీన పందళం రాజప్రసాదం నుంచి బయలుదేరిన స్వామివారి ఆభరణాలు ఈ రోజు సాయంత్రం 5.20 గంటలకు స్వామివారి సన్నిధికి చేరుకున్నాయి. వాటిని స్వామివారికి అలంకరించి.. మహదీపారాధన నిర్వహించారు. ఈ దీపారాధన అనంతరం పొన్నంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు దర్శనమిచ్చింది. అంటే సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల వరకు అంటే పావుగంట మధ్య మూడుసార్లు స్వామివారు దీప రూపంలో దర్శనమిచ్చారు. జనవరి 19వ తేదీ వరకు స్వామివారి దర్శనం కొనసాగనుంది. ఆ మరునాడు అంటే జనవరి 20వ తేదీ ఆలయాన్ని మూసివేయనున్నారు.?

## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

హైదరాబాద్: సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు.

అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు. జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

## ఉద్యోగుల ఖాతాల్లో బకాయిల నగదు జమ

అమరావతి: సంక్రాంతి పండగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూటమి ప్రభుత్వం బుధవారం చెల్లించింది. దీంతో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల ఖాతాల్లో భారీగా నగదు జమవుతోంది. దాంతో ఆయా ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. సంక్రాంతి పండగవేళ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులకు డీఏ, డీఆర్ ఎరియర్లు, సరెండర్ లీవులతోపాటు కాంట్రాక్టర్లకు పెండింగులో ఉన్న బిల్లులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దాంతో భోగి పండుగ రోజు ఈ నగదు బకాయిలు చెల్లించింది. నగదు ఖాతాల్లో జమ కావడంతో వారంతా ఆనందంలో ఉన్నారు. డీఏ, డీఆర్ఏ ఎరియర్స్ నిమిత్తం ఒక్కో ఉద్యోగి, పోలీసుల ఖాతాల్లో రూ.70 నుంచి రూ.80 వేల వరకు నగదు జమ అవుతుంది. పండగ పూట డీఏ, డీఆర్ఏ బకాయిలు జమ కావడంతో ఉద్యోగులతోపాటు రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలు ఆనందంలో మునిగిపోయాయి. సుమారు 5.70 లక్షల మంది ఖాతాల్లో ఈ నిధులను ఆర్థిక శాఖ జమ చేస్తోంది. ప్రభుత్వానికి, సీఎంకు ఉద్యోగ సంఘాలు సైతం కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ నిధుల జమపై ఏపీ

పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు స్పందించారు. పోలీసులకు రావాల్సిన సరెండర్ లీవులు, డీఏ ఎరియర్లను ప్రభుత్వం విడుదల చేసిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈసారి సంక్రాంతి పండుగను తామందరం చాలా సంతోషంగా జరుపుకుంటామని చెప్పారు. గతంలో సీఎం చంద్రబాబును కలిసి సరెండర్ లీవులకు సంబంధించిన నగదు విడుదల చేయాలని కోరగా.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పోలీసులు అందరి తరఫున కృతజ్ఞతలతోపాటు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఏపీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**29మంది మావోల లొంగుబాటు**



రాయపూర్: మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుద్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుద్రాపై రూ.2 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గిపోయింది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీనపడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

# రిజిస్ట్రేషన్ రుసుము ..తీగ లాగితే..కదులుతున్న డొంక...!



అవుతున్నాయి. ఎసిబి ఎస్పీ సింధుశర్మ నేతృత్వంలోని హైలెవెల్ కమిటీ ఈ వ్యవహారంపై అన్వేషణ ప్రారంభించింది. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించిన ప్రకారం... భూమి మార్కెట్(బుక్ వాల్యూ) విలువలో 7.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీ, మ్యుటేషన్‌కు ఎకరాకు రూ.2,500, పాస్ పుస్తకానికి రూ.350, హరితపన్నుగా రూ.50... ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సందర్భంగా చెల్లించాలి. మార్కెట్ విలువ ఆన్‌లైన్‌లో ముందుగానే నిర్ధారించి ఉంటుంది. సర్వే నంబరును ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే ఎంత చెల్లించాలనేది కంప్యూటర్ తెరపైన కనిపిస్తుంది. చెల్లింపుల్లో ఏ ఒక్క రూపాయి తక్కువైనా ఆ రిజిస్ట్రేషన్ ఆటోమేటిక్‌గా తిరస్కారానికి గురవుతుంది. కానీ, 4,800 లావాదేవీల్లో 1శాతం రుసుం మాత్రమే చెల్లించినా ఎక్కడా రిజిస్ట్రేషన్ రిజెక్ట్ అవలేదు. ధరణి/భూభారతి పోర్టల్‌లో ఉన్న బలహీన సాంకేతికత అక్రమ లావాదేవీలకు ఆస్కారం కల్పించిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ధరణిని ప్రైవేటు సంస్థ నిర్వహించగా, ఇప్పుడు భూభారతి ఎన్ఐసీ చేతిలో ఉంది. ధరణి నుంచి భూభారతిగా మారిన తర్వాత కొనసాగిన లోపాలు, ప్రస్తుతం వెలుగు చూసిన ఈ-చలాన్ల సొమ్ము దారిమళ్లింపునకు అనుమతిచ్చిన సాఫ్ట్‌వేర్ బలహీనతలపై రెవెన్యూ శాఖ దృష్టి సారించింది. సీఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ మంద మకరందు వీటిపై ఎన్ఐసీ నిపుణులతో చర్చిస్తున్నట్లు సమాచారం. సాగు భూముల రిజిస్ట్రేషన్లకు అత్తెసరు ఛార్జీలు చెల్లించినా వాటిని ఆమోదించి డీడ్స్‌పై సంతకాలు చేసిన తహసీల్దార్ల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆన్‌లైన్ సెంటర్‌లో చలానా చెల్లించి నిర్దిష్ట తేదీన తహసీల్దారు-సంయుక్త సబ్ రిజిస్ట్రార్ వద్దకు భూముల క్రయ, విక్రయదారులు, నలుగురు సాక్షులు కూడా వస్తారు. పాసుపుస్తకాలను, ఫొటోలను, సెల్ నంబర్లను పరిశీలించుకోవడం, రికార్డుల్లో ఉన్న వ్యక్తి, హాజరైన యజమాని ఒక్కరేనా అనేది తేల్చుకోవడం తహసీల్దారు బాధ్యత. దీంతోపాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలను ప్రభుత్వ నిబంధనల మేరకే చెల్లించారా అనేది కూడా తప్పనిసరిగా పరిశీలించడమనేది మరో ముఖ్యమైన విధి. ఈ విషయంలో ధరణి ఆపరేటర్ ముఖ్య సహాయకుడిగా పనిచేయాలి. కీలక బాధ్యతల విషయంలో తహసీల్దార్లు, ఆపరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర అంశంగా రెవెన్యూ శాఖ భావిస్తోంది.

# సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం !



కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాలం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయంనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు. అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపు కుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి, నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు.. గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్పృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు.

కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి. ముఖ్యంగా ఈ మూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం కలుగుతుంది. పంచభూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్యపదమని నమ్మకం. ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు, గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్ష్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడించే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి నైవేద్యాలలో కట్టుపొంగలి, చక్కెర పొంగలి ఉంటాయి. పొంగలిలో ఉపయోగించే పెసరపప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం శ్లేష్మాన్ని పోగొట్టి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. నెయ్యి శరీరానికి పుష్టిని, ఎముకలకు బలాన్ని ఇస్తుంది. తెల్లవారు జామునే లేవడం, స్నానం, భగవంతుని ప్రార్థించడం, పూజ, నైవేద్యాలు, ఆరోగ్య కారకం. పార్వతి దేవి శివుని భక్తగా పొందడానికి తపస్సు చేసి పూజించి.. పెసరపప్పు, బియ్యం, నెయ్యి కలిపి వండిన పొంగలిని నివేదన చేసినట్లు పురాణ కథనం.

## పల్లెల్లో అంతటా సంక్రాంతి శోభ



అమరావతి: తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదన్నారు. శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నానని పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సంక్రాంతి సౌభాగ్యాన్ని అందించాలని సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పవన్ ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పల్లెలు పండుగ శోభతో కళకళలాడుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్నారు. శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతి పండుగ నాడు ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని పవన్ కోరారు.

## ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు




విజయవాడ:తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళు,, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు.

కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

## పడిపోయిన టమోటా ధరలు

**మదనపల్లె మార్కెట్‌లో కిలో 25కే విక్రయం**



మదనపల్లె:మదనప్లలెలో కిలో టమోటా రూ.25కు పడిపోయాయి. మంగళ వారం మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌కు 90 మెట్రిక్ టన్నుల టమోటా మాత్రమే వచ్చాయి. వాటిలో పది కిలోల మొదటి రకం టమోటాలు రూ.250, రెండో రకం రూ.230, మూడో రకం రూ.200లతో వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేశారని మార్కెట్ సెక్రటరీ జగదీష్ తెలిపారు. పదిరోజుల క్రితం కిలో టమోట రూ.50 పలుకగా, వారం రోజులుగా రేట్లు రోజు రోజుకు తగ్గు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పతనం కావడంతో కనీసం పంటలు వేసేందుకు ఖర్చు చేసిన పెట్టుబడి కూడా రావడం లేదని, ధరలు ఇలాగే కొనసాగితే వ్యవసాయం చేయకుండా మానేయడమే మేలని రైతులు అంటున్నారు. మార్కెట్ యార్డులో ధరలు పతనం కాగా బహిరంగ మార్కెట్‌లో మాత్రం టమోటా ధరలు అకాశాన్నంటు తుండడంతో వినియోగదారులు బేంబేలెత్తుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో మొదటి రకం కిలో టమోటా రూ.50 పలుకుతుండడం గమనార్హం. మరికొన్ని చోట్ల ఈ ధర మరింత ఎక్కువగా తీసుకుంటున్నారు. ఈ ధరలవల్ల పంట పండించే రైతు తీవ్రంగా నష్టపోతుండగా వ్యాపారులు మాత్రం అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు బాట ధర కల్పించేలా చర్యలు తీసుకోవాల్సి కోరుతున్నారు.

# తెలుగు లోగిళ్లలో భోగి...భాగ్యం!



భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రత ఇపండగకూ పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి,సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందనే ప్రచారం ఉంది. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగు తుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు.

అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి సాధారణంగా చలి మంటలను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాసకోశకు సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవము అని. ఆనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంతో విసుగు కలిగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందినది. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొందినది కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్నది. తర్వాతు రీప్యా నుంచి మకర మాసం వస్తున్నది సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తీ జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొందినది.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు, అందుచేత ఈ పళ్ళను భోగి పళ్ళు అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్ని శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట




## భోగి మంటలు రకరకాల ఆచారాలు





సుగంధ ద్రవ్యాలను వేయడం మంచిది

విజయవాడ  సంక్రాంతి పండుగకు ముందు రోజు వచ్చే పండుగ భోగిగా భావిస్తారు. ఈ భోగి పండుగ రోజును భోగభాగ్యాలు ఇచ్చే విశేషమైన పర్వదినంగా భావిస్తారు. ఈ పండగ రోజున అందరూ తెల్లవారుజామునే నిద్రలేచి భోగి మంటలు వేస్తారు. భోగి పండుగ రోజు పిడకలు వేసి మంటలు వేస్తారు. గోదావరి జిల్లాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో భోగిమంటలు వేయడం ఆనవాయితీ. కొందరు పాతవస్తువులు ఇందులో వేసి పీడ వదులుతుందని నమ్ముతారు. అయితే భోగి మంటల్లో కొన్ని

పదార్థాలను ఒక మూటగా కట్టి వేయడం వల్ల ఏడాదంతా శుభ ఫలితాలు కలుగుతాయని.. సకల పీడలు దరిద్రాలు పోతాయని పండితులు చెబుతున్నారు. మనలో చాలా మందికి భోగి మంటలు ఎందుకు వేస్తారో తెలియదు. ఎప్పటి నుంచో వస్తున్న ఆచారం కాబట్టి పాత వస్తువులు, చెత్తా చెదారం వేసి వీధుల్లో మంటలు పెడతారు. కానీ పురాణాల ప్రకారం భోగి మంటల వెనుక ఒక కథ ఉంది. అదేమిటంటే.. పూర్వం రురువు అనే రాక్షసుడు ఉండేవాడట. ఆ రాక్షసుడు బ్రహ్మదేవుడి గురించి కఠోర తపస్సు చేయగా.. బ్రహ్మదేవుడి కరుణించి ప్రత్యక్షమయ్యాడట. ప్రత్యక్షమై నీ కోరిక ఏంటో చెప్పమని రురువు రాక్షసుడిని అడిగాడట. అప్పుడు ఆ రాక్షసుడు తనకు మరణం లేకుండా వరం ఇవ్వమని బ్రహ్మదేవుడిని అడిగాడట. ఆ కోరికను బ్రహ్మదేవుడు అంగీకరించలేదట. అప్పుడు ఈ రాక్షసుడు ఎవరైనా 30 రోజుల పాటు ఇంటి ముందు గొబ్బెమ్మలు పెట్టి, అవి బాగా మంటగా వేసి ఆ మంటల్లో నన్ను తోస్తేనే మరణించేలా వరం ఇవ్వండి అని బ్రహ్మదేవుడిని కోరాడట. దానికి బ్రహ్మదేవుడు అంగీకరిస్తాడట. అలా రాక్షసుడు మిగిలిన సమయాల్లో మరణించకుండా వరం పొందుతాడట. ఆ వర గర్వంతో దేవతలందరినీ ఎంతో ఇబ్బంది పెట్టేవాడట. ఆ బాధలు భరించలేని దేవతలు అందరూ ఏకమై ధనుర్మాసంలో 30 రోజుల పాటు ఇంటిముందు గొబ్బెమ్మలు పెట్టి.. వాటిని బాగా ఎండిన తర్వాత మంట వేసి.. ఆ మంటలో రురువు రాక్షసుడిని తోస్తారట. అలా ఆ రాక్షసుడి పీడ విరగడైందని.. అప్పటి నుంచి భోగి పండుగ రోజు భోగి మంటలు వేసుకోవడం ఆచారంగా వస్తోందని ఒక కథనం. అంతే కాకుండా ఈ భోగి మంటలు వేయడం వెనుక వైజ్ఞానిక రహస్యం కూడా ఉంది. అదేమిటంటే రురువు అంటే సూక్ష్మక్రిమి అని కూడా అర్థం వస్తుంది. కాబట్టి భోగి మంటలు చలికాలంలో వాతావరణంలో ఉండే సూక్ష్మక్రిములన్నీ తొలగిపోవడానికి తోడ్పడతాయనే సందేశం కూడా అందిస్తుంది. అలాగే మనలోని చెడు గుణాలన్నింటినీ కూడా పండుగ రోజు భోగి మంటల్లో కాల్చేయాలని కూడా చెబుతారు. క ఎర్రటి వస్త్రం తీసుకని అందులో కొంచెం కర్పూరం, కొన్ని తెల్ల ఆవాలు, రెండు గోమతి చక్రాలు ఉంచాలి. ఆ ఎర్రటి వస్త్రాన్ని బాగా మూటకట్టి భోగి మంటల చుట్టూ 3 ప్రదక్షిణలు చేసి.. ఆ మూటను భోగి మంటలో వేయాలి.

ఇలా చేయడం వల్ల జాతక దోషాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. అలాగే బాగా అదృష్టం కలిసివస్తుందట. ఈ పరిహారం పాటించడం వల్ల ఈ ఏడాదంతా కుటుంబం సంతోషంగా ఉండటమే కాకుండా ఆర్థిక సమస్యలు తొలగిపోతాయని కూడా చెబుతున్నారు.

గ్రహ దోషాలు తొలగి పోవాలంటే.. భోగి పండుగ రోజు ఒక పరిహారం చేయాలని పండితులు చెబుతున్నారు. అదేమిటంటే భోగి మంటల సమయంలో మంటల పక్కన ఒక బిందెడు నీళ్లను ఉంచి.. ఆ నీళ్లు బాగా వేడైన తర్వాత ఆ నీటితో స్నానం చేయడం వల్ల గ్రహ దోషాలు తొలగిపోతాయని చెబుతున్నారు. అయితే ఇవన్నీ ఎలా ఉన్నా ఆయా ప్రాంతాల ఆచారాల మేరకు భోగిమంటలు వేస్తుండారు.



# జనవరి చివరి వరకు ఎల్ఎల్సీ కి నీరు అందించాలి..

**టిడిపి తెలుగు రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబు వినతి**

**ఉత్తేజిత న్యూస్ కౌతాళం**

తుంగభద్రా దిగువ కాల్వకు జనవరి నెల చివరి వరకు సాగునీరు అందించాలని సాగులో ఉన్న మిరప పంటను కాపాడాలని టిడిపి తెలుగు రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ మేరకు తుంగభద్ర బోర్డు కార్యదర్శి అలాగే ఎస్ ఇ నారాయణ నాయక్ ను కలిసి ప్రత్యేకంగా విన్నవించడం జరిగిందన్నారు. దిగువ కాల్వకు కింద సుమారు 25 వేల ఎకరాల దాకా మిరప పంట రబీ సీజన్ కాను సాగు చేసి ఉన్నారని రైతులు సాగుచేసిన పంట పూత దశలో ఉందని ఈ సమయంలో నీరు అందకపోతే రైతులకు పూర్తిగా నష్టం వస్తుందని వివరించారు . కనీసం రైతులు పెట్టిన పెట్టుబడి రావాలంటే ఈనెల చివరి వరకు సాగునీరు అందించాలని కోరారు. అలాగే తుంగభద్ర డ్యాం గేట్ల ఏర్పాటుపై కూడా అధికారులను విచారించినట్లు తెలిపారు అలాగే తాను స్వయంగా అధికారులతో కలిసి పనులను పరిశీలించినట్లు వివరించారు. గేట్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేస్తామని అధికారులు పేర్కొంటున్నారని తెలిపారు.

# సంప్రదాయబద్ధంగా భోగిమంటలు

**ఉత్తేజిత( శ్రీశైలం ప్రతినిధి ).**



జనవరి 14వ తేదీన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో సంస్కృతీ సంప్రదాయ పరిరక్షణలో భాగంగా దేవస్థానం వేకువజామున "భోగిమంటలు" కార్యక్రమాన్ని నిర్వహించింది.ప్రధాన ఆలయ మహాద్వారం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించబడింది.కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం.శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ ఎ.వి. రమణ, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ ఎ. శ్రీనివాసులు, శ్రీస్వామివారి ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, పలువురు అర్చకస్వాములు తదితర సిబ్బంది పాల్గొన్నారు.ఈనాటి కార్యక్రమంలో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్నికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా పిడకలు, ఎండుగడ్డి, వంటచెరుకుని వేసి "భోగిమంటలు" వేయబడ్డాయి. సంక్రాంతి సందర్భంగా వేసే భోగిమంటలకు మన సంప్రదాయంలో ఎంతో విశిష్టత ఉంది.ఈ భోగిమంటలు వేయడం వలన దుష్టపీడలు విరగడై, అమంగళాలు తొలగి సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది. ముఖ్యంగా మన సంస్కృతి సంప్రదాయాలపై అందరికీ మరింత అవగాహన కల్పించాలనే భావనతో ఏటా దేవస్థానం ఈ భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

# సంక్రాంతి బ్రహ్మోత్సవాలు



**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**

జనవరి 14వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మూడవనాడైన ఈ రోజు (14.01.2026) శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి.

ఉత్సవాలలో భాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణంకోసం జపాలు, పారాయణలు చేయడం జరిగింది. తరువాత మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహెూమం కార్యక్రమాలను ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోషకాలపూజలను, హెూమాలను జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడతాయి. కైలాసవాహన సేవఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా ఈ రోజు సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించబడుతుంది.ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారమండపంలో కైలాసవాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడతాయి. తరువాత పురవీధులలో గ్రామోత్సవం జరిపించబడుతుంది. గ్రామోత్సవములో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేయబడింది.రేపటి కార్యక్రమాలుఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా రేపు (15.01.2026) శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, చండీశ్వర పూజ, మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్టానాలు, రుద్రహెూమం, సాయంకాలం నిత్య హవనాలు, బలిహరణలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ఈ ఉత్సవాలలో భాగంగా రేపు సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ జరిపించ బడుతుంది.ముగ్గుల పోటీలుసంక్రాంతి సందర్భముగా రేపు (15.01.2026) మహిళలకు ముగ్గులపోటీలు కూడా నిర్వహించబడుతున్నాయి. ప్రధానాలయగోపురం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ పోటీలు నిర్వహించబడుతాయి.

# చెంచుభక్తులకు ప్రత్యేక ఆహ్వానం



**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి )**

జనవరి 14వ తేదీన శ్రీశైలం మహా క్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవ కల్యాణానికి ప్రత్యేకంగా చెంచు భక్తులను ఆహ్వానించడం జరిగింది. స్థానిక సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఏ) అధికారుల సహకారంతో చెంచుభక్తులు కల్యాణోత్సవాన్ని వీక్షించే ఏర్పాట్లు చేయబడుతున్నాయి. శ్రీశైలమహాక్షేత్రంలో గాఢమైన సంబంధంగల చెంచు భక్తుల సంస్కృతీ సంప్రదాయాలలో సంక్రాంతి కల్యాణోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. కాగా చెంచు భక్తులు శ్రీశైల భ్రమరాంబాదేవివారిని తమ కూతురిగా మల్లికార్జునస్వామివారిని తమ అల్లునిగా భావిస్తారు. అదే విధంగా స్వామివారిని చెంచుమల్లన్న, చెంచుమల్లయ్య అని ఆప్యాయంగా పిలుచుకుంటారు.కాగా కల్యాణోత్సవానికి విచ్చేసే చెంచు భక్తులకు దేవస్థానం తరుపున వస్త్రాలను (పురుషులకు పంచ, కండువా, మహిళలకు చీర, రవికవస్త్రం) కూడా అందజేయడం జరుగుతోంది.

# భోగి పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన





**సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు కుటుంబం**

**ముఖ్య అతిథులుగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 14 :**

నందికొట్కూరు భోగి పండుగను పురస్కరించుకుని సామాజిక కార్యకర్త, సమాజ సేవకులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు మరియు ఆయన కుటుంబ సభ్యులు నందికొట్కూరు ప్రజలందరికీ హృదయపూర్వక భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి నివాసంలో సంప్రదాయ భోగి మంటలు ఏర్పాటు చేసి, రంగురంగుల భోగి ముగ్గులతో పండుగ వైభవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ (ఎం ల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు, జూపాడుబంగ్లా కార్యదర్శి నర్సింహులు, జూపాడుబంగ్లా కార్యవర్గ సభ్యులు ఏసన్న, శ్రీను, నందికొట్కూరు నియోజకవర్గ కార్యదర్శి మండ్ల రామకృష్ణ, నందికొట్కూరు పట్టణ కార్యదర్శి స్వామన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా భోగి పండుగ ప్రాముఖ్యతను వివరించిన గుజ్జుల గౌరీశ్వర నాయుడు, భోగి రోజున చిన్నారుల తలపై భోగిపండ్లు పోయడం ద్వారా చెడు దృష్టి తొలగి, జ్ఞానం, ఆయుష్షు పెరుగుతాయని

పెద్దలు విశ్వసిస్తారని తెలిపారు.

దక్షిణాయనంలో ఎదురైన కష్టాలు, బాధలను భోగి మంటల్లో ఆహుతి చేసి, రాబోయే ఉత్తరాయణంలో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ భోగి పండుగ ప్రతి ఇంటా ఆనందం, కొత్త ఆశలు నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు.

# తరికోపులలో న్యూ క్యాటగిరి సైజు వృషభల పోటీలను ప్రారంభించిన





**ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 14:**



నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం, తరిగోపుల గ్రామంలో శ్రీ అనంత నాగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి సంక్రాంతి తిరునాళ్ల సందర్భంగా నిర్వహించిన న్యూ క్యాటగిరీ సైజు వృషభాల పోటీలను నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ గ్రామీణ సంస్కృతికి ప్రతీక అని, వృషభాల పోటీలు రైతుల సంప్రదాయాలు, వ్యవసాయ ప్రాధాన్యతను చాటుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్

గిరిశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు నారాయణ రెడ్డి, సర్పంచ్ అంజనమ్మ,

కురువ శ్రీరాములు, దొరబాబు రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పీక్కిలి శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ రమణా రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శేఖర్ గౌడ్, రవి కుమార్ యాదవ్, నీటి సంఘ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, హరికృష్ణ రెడ్డి, శివరామి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుధాకర్, కృష్ణారెడ్డి, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు ఉచితంగా క్రీడా దుస్తులు పంపిణీ




**: జి రాజేష్ కుమార్ కు అభినందనల వెల్లువ**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 14 :**

బీరవోలు బ్రిడ్జి వద్ద వెలిసిన శ్రీ భీమ లింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో బుధవారం నాడు బీరవోలు జూనియర్ క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ క్రీడాకారుడు జి రాజేష్ కుమార్ ఉచితంగా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. 14 మంది క్రికెట్ క్రీడాకారులకు ఉచితంగా క్రీడా దుస్తులు పంపిణీ చేసిన జి రాజేష్ కుమార్ ను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం నీటింపు నిరుద్యోగుల సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ,సిద్దయ్య, హరి చందన ,లాశ్రిత క్రీడాకారులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం



**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి**

:బేతంచేర్ల మండల పరిధిలోని బుగానపల్లె తాండ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలోబుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీలలోఅధిక సంఖ్యలో మహిళలు పాల్గొని వారికి కేటాయించిన స్థానాల్లో వారు పోటాపోటీగా ముగ్గులు వేశారు పోటీలో విజేతలుగా పొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు..మొదటి బహుమతి రూ 20,16,రోండో బహుమతి రూ 1016,మూడో బహుమతి రూ516,దాతలు బాలాజీ నాయక్,చంద్ర, రాము నాయక్,లు అందజేశారు.

# సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం !

కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయంనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు. అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపు కుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి, నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు.. గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్పృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు. కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి.ముఖ్యంగా ఈ

మూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం కలుగుతుంది.పంచభూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్యపదమని నమ్మకం.ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు, గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్ష్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడించే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు.




- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో తవ్వినకొద్దీ వెలుగులోకి అక్రమాలు
- ఆడిట్‌లో రెండు రకాల లావాదేవీల్లో తేడాల గుర్తింపు!
- ఆయా లావాదేవీలపై తహసీల్దార్ల వివరణ కోరిన ఉన్నతాధికారులు... వాటిల్లో దోపిడీ జరిగినట్లు తేలితే స్కామ్ విలువ రూ. వందల కోట్లలోనే..
- సీసీఎల్‌ఏలో పనిచేస్తున్న వారి అండతోనే ఈ బాగోతం?
- అధికారుల నిర్లక్ష్యం, సాంకేతికత దుర్వినియోగం,సిబ్బంది కుమ్మక్కు కోణంలో దర్యాప్తు
- చలాన్లను ఎడిట్ చేయకపోతే కచ్చితంగా హ్యాక్ చేసి ఉంటారనే అనుమానం

# అంతులేని దోపిడీ!

హైదరాబాద్: వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో జరుగుతున్న అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. చలాన్ల ఎడిటింగ్ ద్వారా రూ. 50 కోట్ల ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టించిన వ్యవహారంపై జరుగుతున్న దర్యాప్తులో మరిన్ని విస్మయకర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి తదితర జిల్లాల్లో జరిగిన ఈ కుంభకోణంపై ఆరా తీసేందుకు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు రాష్ట్రవ్యాప్తంగా తాజాగా నిర్వహించిన ఆడిట్‌లో రెండు రకాల ప్రధాన లావాదేవీల్లో తేడాలు గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకే రిజిస్ట్రేషన్ కోసం రెండు చలాన్లు కట్టే వెసులుబాటు ఉండటంతో తక్కువ మొత్తంలో కట్టిన చలాన్‌ను ప్రభుత్వానికి చెల్లించి ఎక్కువ మొత్తంలో కట్టిన చలాన్‌ను వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి మరల్చుకున్నారని ఆడిట్‌లో తేలినట్లు సమాచారం. అలాగే సేల్‌డీడ్‌ల రిజిస్ట్రేషన్ తర్వాత వాటిని రద్దు చేసుకున్నట్లు చూపి క్యాన్సిలేషన్ ఫీజు కింద రూ. 2 వేలు చెల్లించి అంతకుముందు చేసుకున్న రిజిస్ట్రేషన్‌ను కొనసాగిస్తున్నారా అనే సందేహం కూడా ఈ పరిశీలనలో తలెత్తింది. అయితే ఈ రెండు అంశాల్లో ఏ మేరకు ఏం జరిగిందన్న దానిపై ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ రెండు అంశాల్లో తేడాలున్న లావాదేవీల వివరాలను తహసీల్దార్లకు పంపి వివరణ కోరారు. ఒకవేళ తాజా ఆడిట్‌లో తేలిన ఈ రెండు అంశాల్లోనూ దోపిడీ జరిగినట్లు తేలితే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల కుంభకోణం విలువ రూ. వందల కోట్లలో ఉంటుందని రెవెన్యూ శాఖ వర్గాలు అంటున్నాయి. నాలుగు స్థానాలు... మూడు కోణాలు తాజా కుంభకోణం వెనుక నాలుగు స్థానాల్లో పనిచేసే సిబ్బంది, అధికారులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మీ--సేవా కేంద్రాల నిర్వాహకులు, పోర్టల్ ఆపరేటర్లు, సీసీఎల్‌ఏ సిబ్బంది పాత్రతోపాటు తహసీల్దార్ల నిర్లక్ష్యం వల్లే అక్రమాలు జరిగాయని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలోనే రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, సాంకేతిక పరిజ్ఞాన దుర్వినియోగం, సిబ్బంది కుమ్మక్కు అనే మూడు కోణాల్లో దర్యాప్తు వేగవంతమవుతోందని.. స్కామ్ జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్న జనగామ, యాదాద్రి,

రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతోపాటు మిగిలిన చోట్ల జరిగిన లావాదేవీలపైనా దర్యాప్తు జరుపుతున్నామని ప్రభుత్వం నియమించిన విచారణ కమిటీ వర్గాలు చెబుతున్నాయి. మరో 4--5 రోజుల్లో అన్ని అంశాలు కొలిక్కి వస్తాయని అంటున్నాయి. అయితే చలాన్ల ఎడిటింగ్ ద్వారానే అక్రమాలు జరిగాయన్నది ఉన్నతాధికారుల ప్రాథమిక అభిప్రాయమైనప్పటికీ అలా జరిగి ఉండకపోతే మాత్రం ఏకంగా పోర్టల్‌ను హ్యాక్ చేసి ప్రభుత్వ సొమ్మును కాజేసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

# ఉద్యమాల పేరిట ప్రజల్ని రెచ్చగొడితే ఊరుకోం



మహబూబాబాద్: జిల్లాల పునర్విభజన అంశంపై ఉద్యమాల పేరిట ప్రజల్ని రెచ్చగొడితే చూస్తూ ఊరుకోబోమని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. భారత రాష్ట్ర సమితికి చెందిన మాజీ మంత్రి కేటీఆర్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అశాస్త్రీయంగా జిల్లాలు, డివిజన్లు, మండలాల విభజన జరిగిన ప్రాంతాలను విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సరిచేస్తామని సీఎం చెప్పారని... ఆ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో దండాలు పెట్టినవారికి జిల్లాలు.. శాలువాలు కప్పి, బోకేలు ఇచ్చినవారికి మండలాలు ఇచ్చారని పొంగులేటి ఆరోపించారు. మంగళవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఎమ్మెల్యే మట్టా రాగమయి అధ్యక్షతన నిర్వహించిన సర్పంచులు, ఉప సర్పంచుల అభినందన సభలో, మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు."కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఏం చేశారని అడుగుతున్నారు. వారిలా మేం ఆర్భాటాలు చేసుకోవడం లేదు. వారి హయాంలో పదేళ్లు తండ్రి, కుమారుడు, కుమార్తె, అల్లుడు రాజుల తరహాలో పాలన చేశారు. వారు అమలు చేసిన ఏ పథకాన్ని తీసేశాం? ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో రూ.లక్ష మాత్రమే రైతు రుణమాఫీ చేశారు. రూ.2 లక్షల చొప్పున 25 లక్షల మందికి రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేశారా? మేం ఎకరాకు రూ.12 వేల చొప్పున 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రభుత్వానికి రెఫరెండమని అన్నవారు ఓడిపోయాక స్పందించడం లేదు. అసెంబ్లీలో కృష్ణా, గోదావరి జలాలపై మాట్లాడదామంటే సమాధానం చెప్పలేక పారిపోయారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ నూరు శాతం ఫలితాలు సాధిస్తాం. పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయినవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది" అని పొంగులేటి పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి (ఖమ్మం), పోరిక బలరాంనాయక్ (మహబూబాబాద్), సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

కరీంనగర్ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. వాల్మీకీ-అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. అలాగే గతంలో ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర,రాష్ట్ర భాగస్వామ్యంతోనే నడుస్తున్నాయని, ఈ పథకానికి రాష్ట్ర భాగస్వామ్యం కల్పిస్తే తప్పేముందని నిలదీశారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు.కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం రూ.50 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా రూ.40 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో కరీంనగర్ రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్, అమృత్ తదితర వివిధ కేంద్ర పథకాల ద్వారానే కరీంనగర్ అభివృద్ధి జరుగుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కరీంనగర్ ప్రజలు గమనిస్తున్నారని అందుకే ఈసారి కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నేతలు బీజేపీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిక్కెట్ల కేటాయింపులో కాషాయ కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు ఆయన. అవినీతి ఆరోపణలు లేదా రౌడీషీట్లు ఉన్నవారిని పార్టీలోకి తీసుకోమని తేల్చిచెప్పారు. గతంలో కేసీఆర్ తన ఇష్టానుసారంగా కొడుకు, కూతురు, అల్లుడి కోసం కుటుంబ ఆస్తులు పంచినట్లే జిల్లాల ఏర్పాటు చేశారని ఆరోపించారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్‌కు ఎందుకు అక్కసు అని ప్రశ్నించిన బండి సంజయ్, గ్రామాల్లో ఆస్తులు నిర్మించడం తప్పా..? రైతులకు మేలు చేసే పథకం కాదా..? తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు వస్తుంటే వద్దంటారా..? అంటూ నిలదీశారు. వీబీజీ రామ్ జీ పథకం కావాలా..? వద్దా..? కాంగ్రెస్ స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 'వీబీ జీరామ్ జీ' పథకంతో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకుతుంది. పనుల విషయంలో కేంద్రం జోక్యం ఉండదు. ఈ పథకం కోసం గతంలో కంటే అదనంగా రూ.17 వేల కోట్లు వెచ్చిస్తున్నాం.

# ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్



వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

**అమరావతి:** 15వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్‌ను కేంద్రం విడుదల చేసిందని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇవి ఆఖరి విడత నిధులని ఆయన తెలిపారు. గత 19 నెలల్లో ఆరోగ్య రంగానికి 48 శాతం నిధులు తమ శాఖ వెచ్చించిందని వివరించారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బ్జడెట్ వ్యయంపై మంత్రి సత్యకుమార్ సమీక్షించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. మిగిలిన నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో తక్షణమే చర్చించాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పూర్తి స్థాయిలో కేంద్ర సాయం సాధించాలని వారికి మంత్రి స్పష్టం చేశారు. ఈ కూటమి ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం పెరగడంపై కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ కృషిని ఈ సందర్భంగా కేంద్రం గుర్తించిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో పొందిన జాబితాలో ఆంధ్రప్రదేశ్ మూడో రాష్ట్రంగా ఉందన్నారు. దీనిపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హర్షం వ్యక్తం చేశారు.



# ఇరాన్ ఆందోళనల్లో భారీగా మరణాలు

## వేలల్లో ఉంటుందన్న వార్తలతో ఆందోళన

**న్యూఢిల్లీ:** ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు ఆందోళన కలుగుతోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా.. ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది. దేశవ్యాప్తంగా 31 ప్రావిన్సుల్లో 600లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు కొనసాగినట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ పేర్కొంది.


## హైదరాబాద్-విజయవాడ హైవేపై కొనసాగుతున్న

# 'సంక్రాంతి' రద్దీ



చౌటుప్పల్: హైదరాబాద్-విజయవాడ హైవేపై సంక్రాంతి రద్దీ కొనసాగుతోంది. ఏపీ వైపు పెద్ద ఎత్తున వాహనాలు వెళ్తున్నాయి. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజాతో పాటు పెదకాపర్తి, చిట్యాల వద్ద నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున భారీ సంఖ్యలో వాహనాలు పంతంగి టోల్‌ప్లాజా మీదుగా వెళ్లాయి.

# సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉండాలి: సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి: కాకినాడ జిల్లా సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి పండుగ సమయంలో ఈ అగ్నిప్రమాదం విషాదాన్ని తెచ్చిందన్నారు. గ్రామంలో ఉన్న 38 తాటాకు ఇళ్లు కాలిపోయాయని.. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అందిస్తున్న సాయాన్ని హోంమంత్రి అనిత, ఇతర అధికారులు ఆయనకు వివరించారు. తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి రూ.25వేల నగదు అందజేస్తున్నామని తెలిపారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అప్పటివరకు వారికి అవసరమైన వసతి, ఇతర సహాయం అందించాలన్నారు. ప్రమాదంలో కాలిపోయిన డాక్యుమెంట్లు, ఆధార్ కార్డులు ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు అందే సాయంపై మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

# 18న మేడారం తరలి వస్తున్న ప్రభుత్వం

- అభివృద్ధి పనులకు సిఎం చేతులమీదుగా ప్రారంభం
- అదేరోజు కేబినెట్ భేటీ కూడా ఇక్కడే ఏర్పాటు
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క



ములుగు: మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు.

# ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచే.. ఫుడ్స్..!



రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతుండటం కలకలం రేపుతోంది. ప్రస్తుతం మళ్లీ జేఎన్.1 వేరియంట్ రూపంలో వైరస్ విస్తరిస్తుండటం గుబులు రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో మనం అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. పబ్లిక్ ఏరియాలో మాస్క్ ధరించడం, చేతులను తరచూ శుభ్రం చేసుకోవడం, సామాజిక దూరం పాటిస్తే.. కరోనా మహమ్మారి నుంచి దూరంగా ఉండొచ్చు. కొవిడ్ నుంచి రక్షణ పొందడానికి.. రోగనిరోధక శక్తిని పెంచుకోవడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా ఊపరితిత్తుల ఆరోగ్యాన్ని రక్షించే.. ఆహారంపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ఊపితితిత్తులను ఆరోగ్యంగా ఉంచే.. ఆహారాల గురించి డాక్టర్ అక్షత్ చద్దా మనకు వివరించారు.

యాపిల్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయని జాన్స్ హాప్‌కిన్స్ బ్లూమ్‌బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధ్యయనం స్పష్టం చేసింది. యాపిల్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

ఉసిరిలో టానిన్లు, పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, గాలిక్ యాసిడ్,విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దీనిలో యాంటీఇన్ ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. ఇవి ఊపిరితిత్తులలో వాపును నివారిస్తాయి.



బీట్‌రూట్, బ్రోకలీ.. బీట్‌రూట్ మీ ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచే.. ఉత్తమమైన వెజిటెబులు. యూరోపియన్ రెస్పిరేటరీ జర్నల్‌లో ప్రచు రించిన అధ్యయనం ప్రకారం.. ఊపరితిత్తుల సమస్య ఉన్నవారిలో ఫిట్‌నెస్‌ను మెరుగుపరు స్తాయని పేర్కొంది. బ్రకోలీ లో విటమిన్ సి ఉంటుం ది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. బ్రకోలీలో లభించే అణువులు ఊపిరితిత్తులను వైరల్ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుందని లండన్‌లోని ఫ్రాన్సిస్ క్రిక్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు స్పష్టం చేశారు.



# నిద్రలేమి సమస్యకు చెక్ పెట్టేయండి..!







జాజికాయ మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. జాజికాయ.. దీని గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. దీన్ని బిర్యానీ, నాన్‌వెజ్ కూరలు, స్వీట్స్, కేక్స్‌లో వేస్తే.. ఎక్స్‌ట్రా టేస్ట్, మంచి సువాసన తీసుకొస్తుంది. ఇది ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. జాజికాయలో జాజికాయలో ఫైబర్, థియామిన్, విటమిన్ బి 6, కాల్షియం, ఐరన్, మాంగనీస్, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. దీనిలో మిరిస్టిసిన్, మేస్‌లిగ్నన్ అనే పదార్థాలు శక్తిమంతమైన పదార్థాలు ఉంటాయి. ఆయుర్వేదంలోనూ అనేక వ్యాధుల చికిత్సలో వాడుతుంటారు. ఆయుర్వేదం డయేరియా, వాంతులు, పొట్టనొప్పి, గ్యాస్ సమస్యలతోపాటు నిద్రలేమి, మూత్రపిండ సమస్యల చికిత్సలో దీన్ని వాడుతుంటారు.

యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. జాజికాయలో యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది శరీరంలో వాపును తగ్గిస్తుంది. ఆర్థరైటిస్‌తో సహా వివిధ దీర్ఘకాలిక పరిస్థితులలో వాపు కారణంగా అనేక సమస్యలు ఎదురవుతాయి. జాజికాయ శరీరంలో ఇన్‌ఫ్లమేటరీ ప్రతిస్పందనలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించి.. క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది.. బ్యాక్టీరియా ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. జాజికాయ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఇన్ఫెక్షన్ల నయం అవుతాయి. జాజికాయలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇవి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు రాకుండా నివారిస్తుంది.

పెయిన్ కిల్లర్‌లా పనిచేస్తుంది.. జాజికాయలో న్యాచురల్ అనాల్జేసిక్ గుణాలు ఉంటాయి. జాజికాయలో మిరిస్టిసిన్, ఎలిమిసిన్ వంటి సమ్మేళనాలు.. నొప్పి నుంచి ఉపశమనం ఇస్తాయని అధ్యయనాలు పేర్కొన్నాయి.

ప్రశాంతమైన నిద్ర అందిస్తుంది.. ప్రస్తుతం ఒత్తిడి, డిజిటల్ స్క్రీన్‌ల వాడకం ఎక్కువకావటం వంటి కారణాల వల్ల చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. మీరూ నిద్రలేమి కారణంగా బాధపడు తుంటే.. జాజికాయ గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. జాజికాయలోని మిరిస్టిసిన్ అనే పదార్థం ప్రశాంతతను ప్రోత్సహిస్తుంది. రోజూ రాత్రి వేడి పాలలో చిటికెడు జాజికాయ పొడి వేసుకుని తాగితే.. ప్రశాంతంగా నిద్రపడుతుంది.


మగవారికి మేలు చేస్తుంది.. బలహీనమైన లైంగిక సామర్థ్యం, ఇన్‌ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడే మగవారికి జాజికాయ ఔషధంలా పనిచేస్తుంది. ఇది లైంగిక ప్రేరేపణను మేరుగుపరుస్తుందని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. సెక్స్ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా వీర్యకణాలను వృద్ధి చేయడంలో సాయపడుతుంది. పురుషుల్లో ఏర్పడే నపుంసకత్వం, శీఘ్ర స్కలనం వంటి లైంగిక సమస్యలను దూరం చేస్తుంది.ఇది పురుషుల్లో లైంగిక శక్తిని పెంచి శుక్రకణాల వృద్ధికి తోడ్పడుతుంది. జాజికాయలోని మిరిస్టిసిన్- మెదడు చురుకుదనాన్ని పెంచడంతోపాటు అల్జీమర్స్, డిప్రెషన్‌లను తగ్గిస్తుందని పరిశోధనలూ చెబుతున్నాయి.

# ఎముకలును ఆరోగ్యంగా, బలంగా ఉంచే.. డ్రైఫ్రూట్స్..!



మీ ఎముకలును ఆరోగ్యంగా, బలంగా ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా ఉండటానికి కాల్షియం చాలా ముఖ్యం. కాల్షియం రిచ్ డ్రై ఫ్రూట్స్ గురించి ఈ స్టోరీలో చూద్దాం.

ఎముకలు బలహీనపడితే ఏ పని చేయాడానికీ శరీరం సహకరించదు, బాడీ బలహీనంగా మారుతుంది. చెడు ఆహర అలవాట్లు, జీవనశైలి మార్పులు, నిశ్చల జీవనశైలి కారణంగా.. ఎముక సంబంధిత సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వెన్నునొప్పి, కాళ్ల నొప్పులు, మణికట్టు నొప్పి, వేళ్ల నొప్పులు.. వంటి సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. ఎముకలు బలంగా ఉండాలంటే.. కాల్షియం చాలాముఖ్యం. చాలామందికి కాల్షియం అనగానే.. పాలు మాత్రమే గుర్తుకు వస్తాయి. అయితే, ప్లాంట్ బేస్డ్ ఆహారం, డ్రై ఫ్రూట్స్, నట్స్‌లోనూ కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పెద్దవారు రోజుకు





బాదం.. బాదంలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది, 28 గ్రాముల బాదంలో 76 %ఎస్త్ర% కాల్షియం ఉంటుంది. బాదంలో మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, లాంటి మినరల్స్, ఒమేగా-3, 6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ప్రొటీన్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఆరోగ్యాన్నిచ్చే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఉండదు. విటమిన్-ఇ శాతం ఎక్కువే. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో రాగి, మాంగనీస్ కూడా అధికంగా ఉంటాయి. రోజూ నానబెట్టిన బాదం తీసుకుంటే.. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి.



అంజీర్.. అంజీర్ పోషకాల స్టోర్ హౌస్. అంజీర్ పండ్లలో 100 గ్రాములకు 55 %ఎస్త్ర% కాల్షియం ఉంటుంది. దీనిలో డైటరీ ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంజీర్‌లో ఉండే ఐరన్.. రక్తలేమిని దూరం చేస్తుంది. కాల్షియం లోపం కారణంగా బాధపడేవారు.. రాత్రిపూట అంజీర్‌ను నీళ్లలో నానబెట్టి ఉదయం తీసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు.



నువ్వులు..నువ్వులలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. దీనిలో 100 గ్రాములకు 989 %ఎస్త్ర% కాల్షియం ఉంటుంది. వీటిలో కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి బలమైన ఎముకల అభివృద్ధికి తోడ్పడతాయి. వీటిలోని మోనో అసంతృప్త కొవ్వులు మెదడు అభివృద్ధికి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

హాజెల్‌నట్స్.. హాజెల్‌నట్స్ దాదాపు 114 కాల్షియం ఉంటుంది. దీనితో పాటు.. విటమిన్ సమృద్ధిగా ఉంటాయి. రాగి, మాంగనీస్, ఫోలేట్, యాంటీఆక్సిడెంట్లు, ఫాస్పరస్ కూడా అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచుతాయి.



జీడిపప్పు.. జీడిపప్పులో దాదాపు 57.20 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉంచుతుంది. దీనిలో ప్రొటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. జీడిపప్పు బరువు తగ్గడానికి, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది.

# పీరియడ్స్ వస్తాయంటే.. భయం.. భయం

మెనోఫోబియా అంటే పీరియడ్ ఫోబియా. అమ్మాయిలలో, మహిళలలో నెలసరి పట్ల భయం, ఆందోళన ఉంటే దాన్ని మెనోఫోబియా అంటారు. మెనో అంటే రుతుక్రమం, ఫోబియా అంటే భయం. దీనిలో పీరియడ్స్ వస్తున్నాయంటే తీవ్రమైన ఒత్తిడి, బాధ, ఆందోళన, ఎగవేత ప్రవర్తనలు ఉంటాయి. మెనోఫోబియా కారణాలు ఒక్కో వ్యక్తికీ.. ఒక్కోలా ఉంటాయి. కొంతమంది మహిళలకు బాధాకరమైన పీరియడ్స్ ఉండొచ్చు. రుతుక్రమానికి సంబంధించిన సాంస్కృతిక నిషేధాలు ఉండొచ్చు. ఈ అనుభవాలు పీరియడ్స్ అంటే భయం, ఆందో ళనకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. . ఇది కాకుండా, సామాజిక కళంకం, విద్య లేకపోవడం, రుతు స్రావం గురించి అపోహలు కూడా వీటికి కారణం కావచ్చు.

మెనోఫోబియా లక్షణాలు.. పీరియడ్స్ సమయంలో తీవ్రమైన ఆందోళన, పీరియడ్స్ ముందు, పీరియడ్స్‌లో ఆందోళన, ఎక్కువగా ఆలోచించడం., అధిక ఋతుస్రావం, కండరాల ఒత్తిడి, విపరీతమైన వణుకు, విపరీతమైన చెమట, భావోద్వేగాలను నియంత్రించడంలో ఇబ్బంది, పీరియడ్ వస్తువులను చూసి ఆందోళన చెందుతారు, పీరియడ్స్ సమయంలో స్కూల్‌కు, ఆఫీస్‌కు వెళ్లడం మానేయడం, నెలసరి గురించి చింత, శ్వాస ఆడకపోవటం.

# ఈ సూప్ తాగితే బరువు తగ్గడం పక్కా..



బరువు తగ్గాలంటే చాలా వరకూ కార్బోహైడ్రేట్స్ తగ్గించాలి. వీటి బదులు ఫైబర్, ప్రోటీన్స్ ఎక్కువగా ఉండాలి. అందులో భాగంగా రాగి చికెన్ సూప్ ట్రై చేయండి. ఇది ఎంతో టేస్టీగా ఉంటుంది. చేయడం కూడా ఈజీనే. రెగ్యులర్‌గా చేసుకుని తాగితే చాలా వరకూ బరువు తగ్గుతారు. మరి ప్రాసెస్ ఏంటో చూద్దామా..

రాగులు.. రాగుల్లో ఎక్కువగా ఐరన్, ఫైబర్ ఉంటుంది. అందుకే వీటిని వెజిటేబుల్స్, చికెన్ కలిపి తీసుకుంటే ప్రోటీన్స్, విటమిన్స్, ఖనిజాలు అందుతాయి. ఇది బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. మరి ఈ సూప్ తయారు చేసేందుకు ఏం కావాలి.. ఎలా తయారు చేయాలో తెలుసుకోండి.



కావాల్సిన పదార్థాలు, రాగి పిండి 2 చెంచాలు, చికెన్ బోన్ లెస్ 100 గ్రాములు, క్యారెట్ 1 సన్న తరుగు, బీన్స్ 10 తరుగు, బ్రకోలీ లేదా కాలీ ఫ్లవర్ తరుగు పావు కప్పు, శనగలు లేదా స్వీట్ కార్న్ పావు కప్పు, పచ్చిమిర్చి తరుగు 2, అల్లం ఓ అంగుళం వెల్లుల్లి రెబ్బలు 10, కూరగాయలు ఉడికించిన నీరు 2 కప్పులు, కొత్తిమీర తరుగు కొద్దిగా, ఉల్లిపాయ 1 తరుగు, పసుపు చిటికెడు ఉప్పు తగినంత.. మిరియాల పొడి తగినంత, వెన్న 1 చెంచా,



తయారీ విధానం.. ముందుగా చికెన్‌ని కడిగి చిన్నముక్కలుగా కట్ చేయాలి. కూరగాయల్ని కొద్దిగా ఉప్పు వేసి మరిగించి నీటిని వడకట్టి పక్కనపెట్టండి. పాన్ తీసుకుని బటర్ వేసి వెల్లుల్లి, అల్లం, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు వేసి ఫ్రై చేయాలి. తర్వాత ఉల్లిపాయలు బంగారు గోధుమ రంగు వచ్చేవరకూ ఫ్రై చేసి ఉడికించిన కూరగాయలు, చికెన్ వేసి పసుపు పొడితో వేయించాలి. ఫ్రై అయ్యాక కూరగాయలు ఉడికించిన నీరు, మరో 4 కప్పుల నీరు, ఉప్పు వేసి మరిగించాలి. మరుగుతుండగానే మరో కప్పులో నీరు పోసి రాగిపిండి వేసి ఉండలు లేకుండా కలపాలి. ఇప్పుడు మరుగుతున్న కూరగాయల నీటిలో వేసి మరిగించాలి. మంట సిమ్‌లో పెట్టాలి. లేకపోతే త్వరగా రాగిపిండి గడ్డకడుతుంది. కూరగాయలు, చికెన్ ముక్కలు ఉడికాయనుకున్నాక ఉప్పు సరిచూసి మిరియాల పొడి , కొత్తిమీర వేయడమే.



బరువు తగ్గడం.. రాగి అనేది గ్లూటెన్ రహిత ధాన్యం. ఇందులో ఫైబర్, ఐరన్, ఖనిజాలు, విటమిన్ సి సహా విటమిన్స్ ఉన్నాయి. ఇవి పోషకాహార లోపాన్ని తగ్గిస్తాయి. ఇది రాత్రుళ్ళు తీసుకుంటే మరీ మంచిది నిద్ర బాగా పడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గేందుకు హెల్ప్ అవుతుంది. దీంతో బరువు తగ్గుతారు.

# ఆడవారు ప్రేమించిన వారికోసం..



స్త్రీలు సాధారణంగా మృదు స్వభావులు. తాము ప్రేమించిన వారికోసం ఏమైనా చేస్తారు. అంతేకాకుండా వారికి సంబంధించిన పర్సనల్ విషయాలను కూడా వారితోనే పంచుకోవాలనుకుంటారు. వేరేవారితో చెప్పుకోవడానికి ఇబ్బందిపడినప్పటికీ ప్రేమించిన వారితో షేర్ చేసుకోవడానికి ఏ మాత్రం వెనుకాడరు.

బాధపెట్టినప్పుడు.. ఇబ్బంది పెట్టినప్పుడు కోప్పడినప్పుడు, మాటలు అన్నప్పుడు, శారీరకంగా దాడిచేసినప్పుడు ఎక్కువగా ఇబ్బంది పడతారు. సహిస్తారు. కానీ, వెంటనే వదిలేయడం వారికి ఇష్టం ఉండదు

టైమ్ స్పెండ్ చేయడం.. ఆడవారు వారు ఇష్టపడే మగవారితో క్వాలిటీ టైమ్ స్పెండ్ చేయడానికి ట్రై చేస్తారు. వారితో కలిసి మంచి ప్లేస్‌కి వెళ్ళడం, డేట్ చేయడం, సినిమాకి వెళ్ళడం ఇలా ఏదైనా వారితో గడపడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతారు. కలిసి సమయాన్ని గడిపితే మానసిక బంధాన్ని బలపరుస్తుందని నమ్ముతారు.

ఫిజికల్‌గా.. అదే విధంగా తమకు నచ్చిన మగవారితో ఫిజికల్‌గా దగ్గరవ్వాలని కోరుకుంటారు. వేరేవారు వారిని ముట్టుకోవడానికి కూడా ఇష్టపడరు. ఎప్పుడు కూడా ఇష్టపడే మగవారిని కౌగిలించుకోవాలని వారి సాంగత్యంలో సేద తీరాలని కోరుకుంటారు. అంతే కానీ, ఏదో తప్పుడు ఉద్దేశ్యంతో మాత్రం కాదు.





సపోర్ట్‌గా ఉండడం.. అదే విధంగా మగవారు బాధలో ఉన్నప్పుడు వారికి కచ్చితంగా సపోర్ట్ చేస్తారు. వారి కష్టాలను విని పంచుకోవడం, వారికి ఓదార్పునివ్వడం ఇలా వారికి తోచిన సాయాన్ని చేయడానికి ఎప్పుడు కూడా రెడీగా ఉంటారు. ఎవరు నమ్మినా, నమ్మకపోయినా తాము ప్రేమించిన వారు లైఫ్‌లో సక్సెస్ అవుతారని బలంగా నమ్ముతారు.

చివరిగా.. ఓ అమ్మాయి ప్రేమించిందంటే వారు వెనుక ముందు చూడకుండా ప్రతి విషయంలోనూ మగవారిని నమ్ముతారు. వారే తమ లోకంగా బతుకుతారు. ఎలాంటి ఆనందం, బాధ వచ్చిన వారితోనే పంచుకుంటారు. వారి కళ్ళల్లో వేయి వత్తులు వేసుకుని ప్రేమికుడి కోసం ఎదురుచూస్తుంటారు.



ఉత్తేజిత దినపత్రిక



# పీఎఫ్ ఖాతాదారులకు అలర్ట్..




ప్రావిడెంట్ ఫండ్ నుంచి మీరు డబ్బులు తీసుకోవాలనుకుంటున్నారా? అయితే, వెంటనే తీసుకోండి. తాజాగా ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కరోనా సమయంలో తీసుకొచ్చిన విత్ డ్రా ఫెసిలిటీని ఆపేస్తున్నట్లు ఓ నివేదిక తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

పీఎఫ్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఎకనామిక్ టైమ్స్ పేర్కొంది. కోవిడ్ మహమ్మారి విజృంభించిన క్రమంలో కోవిడ్ అడ్వాన్సెస్ పేరుతో తమ రిటైర్మెంట్ ఫండ్ నుంచి కొంత తీసుకునేందుకు తెచ్చిన విత్ డ్రా ఫెసిలిటిని నిలిపివేసినట్లు పేర్కొంది. అయితే, ఈ విషయంపై ఈపీఎఫ్ఓ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే, ఎవరైనా పీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవాలని భావిస్తే వెంటనే తీసుకోవడం మంచిది. ఈ విషయంపై ఈపీఎఫ్ఓ అధికారిక ప్రకటన వచ్చినట్లయితే ఆ తర్వాత తీసుకోవడం కుదరదు. 2020 ఏడాదిలో కరోనా వైరస్ మన దేశంలో విజృంభించింది. దీంతో లాక్‌డౌన్ పెట్టాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఈ క్రమంలో పీఎఫ్ ఖాతాదారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈపీఎఫ్ తమ ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ నుంచి రెండు సార్లు డబ్బులు తీసుకునేందుకు కోవిడ్ విత్ డ్రా ఫెసిలిటీ తీసుకొచ్చింది. ఈ మేరకు 2020, మార్చిలో ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన లో భాగంగా ఈ ఫెసిలిటీ తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ.. ఎంప్లాయిమెంట్ ఇన్ ఎప్లాయింప్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ 1952 లో కీలక మార్పులు చేసింది. ప్యారాగ్రాఫ్ 68ఎల్ లోని సబ్ ప్యారా 3 లో సవరణలు చేసి అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం.. మూడు నెలల పాటు ప్రాథమిక వేతనాలు, డియర్ నెస్ అలవెన్స్‌ల మేరకు లేదా ఈపీఎఫ్ ఖాతాల సభ్యుని క్రెడిట్ లో ఉన్న మొత్తంలో 75 శాతం వరకు ఏది తక్కువైతే అది తీసుకునేందుకు అవకాశం కల్పించారు.

అక్టోబర్‌లో 15. 29 లక్షల కొత్త ఖాతాలు.. ఈ ఏడాది అక్టోబర్ నెలలో కొత్తగా 15. 29 లక్షల పీఎఫ్ ఖాతాలు తెరిచినట్లు ఈపీఎఫ్ఓ తెలిపింది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 18. 22 శాతం అధికమని పేర్కొంది. ఈ మేరకు డిసెంబర్ 20వ తేదీన పేరోల్ డేటా విడుదల చేసింది. అలాగే అక్టోబర్, 2023 లో మొత్తం 7. 72 లక్షల మంది కొత్త సభ్యులు ఈపీఎఫ్ఓకు చెందిన సోషల్ సెక్యూరిటీ స్కీమ్ కిందకు వచ్చినట్లు పేర్కొంది. గతేడాదితో పోలిస్తే ఇది 6. 07 శాతం అధికమని పేర్కొంది.

# నోటీసులు పంపిస్తున్న ఐటీ శాఖ..




ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు బిగ్ అలర్ట్. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్‌కు సంబంధించి పలువురు ట్యాక్స్ పేయర్స్‌కి అడ్వైజరీలు పంపిస్తోంది. ఐటీఆర్ ఫైలింగ్‌లో వివరాలు సరిపోలకుండా అన్న వారికి ఈ అడ్వైజరీలు వస్తున్నట్లు ఐటీ శాఖ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. మరి మీకూ వచ్చాయేమో తెలుసుకోండి.

పన్ను చెల్లింపుదారులకు అలర్ట్. ఆదాయపు పన్ను శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైలింగ్ చేసినప్పుడు తెలిపిన వివరాలకు సంబంధించి పలువురు ట్యాక్స్ పేయర్స్‌కు అడ్వైజరీ పంపిస్తున్నట్లు తెలిపింది. ఐటీఆర్‌లో పేర్కొన్న వివరాలు, రిపోర్టింగ్ ఎంటిటీల నుంచి వచ్చిన వివరాలు సరిపోలకపోయినట్లయితే వారికి ఈ అడ్వైజరీ పంపిస్తున్నట్లు తెలిపింది. రిపోర్టింగ్ ఎంటిటీల్లో బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లు, స్టాక్ మార్కెట్ ప్లేయర్స్, మ్యూచువల్ ఫండ్లు, ప్రాపర్టీ రిజిస్ట్రార్స్ వంటివి ఉన్నాయి.

'ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేసిన తర్వాత వాటిని సెంట్రల్ ప్రాసింగ్ సెంటర్ ప్రాసెసింగ్ చేస్తుంది. అందులో ఏదైనా తప్పులు లేదా వడ్డీ రేట్లు, హౌస్ ప్రాపర్టీ ఆదాయం, టీడీఎస్ క్రెడిట్ క్లెయిమ్‌లో తేడాలు వంటివి గుర్తించినప్పుడు ఆయా ట్యాక్స్ పేయర్స్‌కు ఈ అడ్వైజరీ పంపిస్తున్నాం. ట్యాక్స్ పేయర్స్‌కు పంపిస్తున్నది నోటీసులు మాత్రం కాదు. ఐటీఆర్‌లో పేర్కొన్న వివరాలు, రిపోర్టింగ్ ఎంటిటీల ద్వారా వచ్చిన సమాచారంలో తేడాలు గమనించినప్పుడు అలాంటి వారికి ఈ అడ్వైజరీలు అందిస్తున్నాం.' అని ట్యాక్స్ విభాగం తెలిపింది. ట్యాక్స్ పేయర్స్‌కు అందిస్తున్న ఈ సమాచారం లక్ష్యం.. ఐటీ డిపార్ట్‌మెంట్ కంప్లయన్స్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో వారి అభిప్రాయాన్ని అందించడానికి వారికి అవకాశం కల్పించడమేనని ఐటీ విభాగం తెలిపింది. అవసరమైతే ఇప్పటికే దాఖలు చేసిన వారి రిటర్న్లను సవరించడం లేదా దాఖలు చేయకపోతే రిటర్నును దాఖలు చేయడం వంటి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ట్యాక్స్ పేయర్స్ తమకు అందిన అడ్వైజరీ ప్రకారం స్పందించాలని కోరింది.

అడ్వైజరీ వస్తే ట్యాక్స్ పేయర్స్ ఏం చేయాలి?

పన్ను చెల్లింపుదారులు అడ్వైజరీ అందినట్లయితే వారు సంబంధిత ఐటీ శాఖ పోర్టల్ ద్వారా ఫీడ్‌బ్యాక్ అందించాలి. అవసరమైతే రివైజ్డ్ రిటర్న్ ఫైల్ చేయాలి. ఒక వేళ ఇప్పటివరకు ఐటీ రిటర్న్ ఫైల్ చేయకపోతే ఇప్పుడు చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ బిలెటెడ్ రిటర్న్ ఫైల్ చేసేందుకు ఈ ఆర్థిక ఏడాదికి 2023-24 కోసం డిసెంబర్ 31 లోపు ఫైల్ చేయాల్సి ఉంటుంది.

# ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం..




దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజు రోజుకు కొత్త కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఉద్యోగులు కరోనా బారిన పడకుండే ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. కొత్త వేరియంట్ జేఎన్1 భయపడుతోంది. ఈ నేపథ్యంలో ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు వైరస్ బారినపడకుండా తగు చర్యలు తీసుకుంటోంది. అందుకోసం ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధానాన్ని అవలంభిస్తున్నట్లు తెలిపింది. క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా, వృత్తి పరమైన వృద్ధి కోసం ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సౌకర్యవంతమైన పని ప్రదేశాన్ని కల్పించనున్నట్లు పేర్కొంది. 'గత నవంబర్ నెల నుంచి పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ తీసుకున్న ఉద్యోగులు వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు వస్తున్నారు. ప్రస్తుతం కరోనా మళ్లీ పెరుగుతున్న క్రమంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఆఫీసుల్లో అన్ని రకాల అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటే పని వాతావరణాన్ని కల్పిస్తున్నాం.' అని విప్రో ఓ ప్రకటనలో తెలిపింది. మన దేశంలో డిసెంబర్ 23వ తేదీన ఒక్క రోజులోనే కొత్తగా 752 కరోనా కేసులు వచ్చాయి. 2023, మే 21 తర్వాత చూసుకుంటే ఒక్క రోజులే నమోదైన కరోనా కేసుల సంఖ్య ఇదే అత్యధికం. మే 21వ తేదీన ఒక్క రోజులోనే 3,420 కొత్త కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ డేటా సూచిస్తోంది.

మరోవైపు.. కరోనా కేసులు పెరుగుతున్న క్రమంలో మరోసారి ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఐటీ కంపెనీలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టెక్ మహీంద్రా వంటివి సైతం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే, ఎలాంటి వివరాలు బయటకు రాలేదు. ఆదివారం వరకం కొత్త వేరియం జేఎన్1 సబ్ వేరియంట్ కేసులు మొత్తం 63 నమోదయ్యాయి. అందులో ఒక్క గోవాలోనే 34 వచ్చాయి. అలాగే మహారాష్ట్రలో 9, కర్నాటకలో 8, కేరళలా 6, తమిళనాడులో 4, తెలంగాణలో 2 కొత్త వేరియంట్ కేసులు వచ్చినట్లు తెలుస్తోంది.




# ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు దెబ్బ మీద దెబ్బ..

భారత్‌లోని రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోంది. ఇప్పటికే ఆర్థిక మాంద్యం దెబ్బకు ఐటీ కంపెనీలు తీవ్ర అనిశ్చితిలో చిక్కుకుపోగా.. లాభాదాయాలు తగ్గుతున్నాయి. మరోవైపు ఇప్పుడు బిలియన్ డాలర్ల డీల్ రద్దు కావడంతో ఇన్ఫోసిస్ పరిస్థితి మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లు.. అన్న చందంగా తయారైంది. ఇన్ఫోసిస్ సంస్థకు దెబ్బ మీద దెబ్బ తగిలినట్లయింది.

ఇప్పటికే ఒక భారీ ప్రాజెక్ట్ రద్దు అయి ఐటీ రంగంలో హాట్ టాపిక్‌గా మారిన ఇన్ఫోసిస్‌కు మరో షాక్ తగిలింది. కృత్రిమ మేధ ప్రాజెక్ట్ రద్దు అయిందన్న వార్తలతో ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ సుమారు రూ. 7200 కోట్లు పతనమైంది. డిసెంబర్ 26న స్టాక్ మార్కెట్లలో ఆ సంస్థ షేర్లు క్షీణించాయి. దీంతో ఇన్ఫీ మార్కెట్ క్యాప్ ఒక్కరోజే రూ. 7200 కోట్లకుపైగా తగ్గింది. గత సెషన్లో మార్కెట్ ముగిసే సమయంలో ఇన్ఫోసిస్ షేరు ధర రూ. 1562తో పోలిస్తే 1.12 శాతం తగ్గి రూ. 1544 వద్ద ముగిసింది. హించనటువంటి కార్పొరేట్ పరిణామాల నేపథ్యంలో అత్యంత బలమైన ఐటీ రంగ సంస్థలు కూడా బలహీ నంగా ఉండటం.. ప్రస్తుత ఐటీ మార్కెట్‌కు పరిస్థితికి అద్దం పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు విశ్లేషకులు.

షేరు పతనం ఎందుకు?

ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ క్షీణతకు ఒక అంతర్జాతీయ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందం రద్దు అవ్వడమే అని తెలుస్తోంది. ఇన్ఫోసిస్ 15 సంవత్సరాల పాటు కంపెనీ ప్లాట్‌ఫామ్స్, కృత్రిమ మేధ సొల్యూషన్స్‌పై పని చేసేందుకు ఒక అంతర్జాతీయ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆర్థిక మాంద్యం భయాలు, మార్కెట్లలో అనిశ్చితి కారణంగా తాజాగా 1.5 బిలియన్ డాలర్లు ( భారత కరెన్సీలో రూ. 12,450 కోట్లు) విలువైన ఒప్పందాన్ని సదరు కంపెనీ రద్దు చేసుకుంది.

అప్రమత్తంగా ఇన్వెస్టర్లు..

ఈ డీల్ రద్దు కావడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తం అయ్యారు. ప్రాజెక్ట్ క్యాన్సిల్ ఇన్ఫోసిస్ షేర్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిస్తాయన్న అంచనాలతో మదుపరులు షేర్లను విక్రయించారు. ఇన్ఫీ కొత్త తరం టెక్నాలజీల్లోకి విస్తరించేందుకు ఈ భాగస్వామ్యం దోహదం చేస్తుందని చాలా మంది ఊహించారు. ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవ్వడంతో ఇన్ఫీ ఆదాయ మార్గాలు, వృద్ధి అంచనాలపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపింది.

# సైనిక అభిమానులకు చైనా వార్నింగ్



పొరుగు దేశం చైనా.. తన సైనిక ఆయుధాలకు సంబంధించిన ఫోటోలను, వివరాలను సోషల్ మీడియా వేదికల్లో కొందరు పోస్ట్ చేస్తున్నట్టు గుర్తించింది. దీంతో ఇవి దేశ భద్రతకు ప్రమాదకరమని, ఇటువంటి చర్యల వల్ల శత్రువులకు సులువుగా మన ఆయుధాల వివరాలు, స్థావరాల గురించి సమాచారం అందుంతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో చైనా నిఘా వర్గాలు కీలక ప్రకటన చేశాయి. ఫోటోలను పోస్ట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

దేశంలోని సున్నితమైన సైనిక పరికరాల ఫోటోలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేయవద్దని, అవి జాతీయ భద్రతకు ప్రమాదం కలిగిస్తాయని సైనిక ఔత్సాహికులను చైనా హెచ్చరించింది. సీఎన్ఎన్ నివేదిక ప్రకారం.. వియ్‌చాట్‌లో చైనా కౌంటర్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఈ హెచ్చరికను పోస్ట్ చేసింది. వందల మిలియన్ల మంది యూజర్లు ఉన్న వీబో వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా సున్నితమైన సైనిక పరికరాల గురించి పెద్ద ఎత్తున సమాచారం వ్యాప్తి చెందుతుందనే ఆందోళన వ్యక్తం చేసిందని తెలిపింది. తన బలగాలను చైనా వేగంగా ఆధునీకరిస్తున్నందున ఈ ఫోటోలు సాధారణ సైట్‌గా మారాయి.

'ఇది మంచి అభిరుచి.. కానీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొంతమంది ఔత్సాహికులు జాతీయ రక్షణకు సంబంధించిన సమాచారాన్ని చట్టవిరుద్ధంగా పొందడం, వాటిని ఇంటర్నెట్‌లో ప్రసారం చేయడం ద్వారా జాతీయ సైనిక భద్రతను తీవ్రంగా ప్రమాదంలో పడేస్తున్నారు' అని చైనా ప్రభుత్వ భద్రతా మంత్రిత్వ శాఖ వీచాట్‌లో పేర్కొన్నట్లు సీఎన్ఎన్ పేర్కొంది. 'సైనిక విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, జాతీయ రక్షణ,సైనిక పారిశ్రామిక విభాగాలపై దృష్టి సారించి.. వారు నిర్దేశించిన మార్గాల్లో ప్రయాణించే ఫెర్రీలు లేదా విమానాలల్లో టెలిఫోటో లెన్స్‌లు లేదా డ్రోన్‌లతో రహస్యంగా ఫోటో తీశారు' గూఢచారి సంస్థ తెలిపింది. మొదటిసారి లేదా అప్పుడప్పుడు నేరస్థులు హెచ్చరికను మాత్రమే అందుకుంటారు కానీ నియమాన్ని ఉల్లంఘించి పునరావృతం చేసే వారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించబడుతుంది' అని ఏజెన్సీ స్పష్టం చేసింది. ఈ ఫోటోలు విమాన వాహక నౌకల వంటి సైనిక పరికరాలలో సాంకేతిక వివరాలను, పురోగతిని బహిర్గతం చేయగలవని.. పోరాట ప్రభావాన్ని విశ్లేషించడానికి ప్రత్యర్థి దళాలు ఉపయోగించవచ్చని హైలెట్ చేసింది. స్థావరాలు, సైనిక పరికరాల వివరాలను బహిర్గతం చేయడం ద్వారా రక్షణ ప్రణాళికను ప్రభావితం చేస్తుంది అని పేర్కొంది. సైనిక పరికరాలను రహస్యంగా చిత్రీకరించడానికి టెలిఫోటో లెన్స్‌లు, డ్రోన్‌ల వంటి ప్రొఫెషనల్ పరికరాలను ఉపయోగించిన నేరస్థులకు శిక్ష తప్పదని హెచ్చరించినట్టు నివేదిక తెలిపింది. 2021లో ఫుజియాన్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను రహస్యంగా చిత్రీకరించిన ఓ వ్యక్తికి దేశ రహస్యాలను అక్రమంగా పొందారనే ఆరోపణలతో చైనా జైలు శిక్ష విధించింది.


# పొగమంచుతో హైవేపై రోడ్డు ప్రమాదం..

ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే స్థానికులు ఏం చేస్తారు. ఆ ప్రమాదానికి గురైన వాహనాల నుంచి గాయపడిన వారిని బయటికి తీసి.. ఆస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడుతారు. ఘటనకు సంబంధించిన విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తారు. అయితే ఇక్కడ మాత్రం అంతా రివర్స్ అయింది. ఓ వైపు.. ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఆ వాహన డ్రైవర్ తీవ్ర దుఃఖంలో ఉండగా.. స్థానికులు మాత్రం అందులో నుంచి కోళ్లను ఎత్తుకెళ్లారు.

ఉత్తర భారతంలో చలి పులి భయపెడుతోంది. ఉదయం అయినా దట్టమైన పొగమంచు వీడటం లేదు. ఈ క్రమంలోనే రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ఇవాళ ఉదయం కొన్ని వాహనాలు ఢీకొన్నాయి. అయితే ఈ వాహనాల్లో ఓ కోళ్ల వ్యాన్ కూడా ఉంది. అయితే ఓ వైపు ప్రమాదం జరిగి.. ఆ వాహనదారులు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా.. మరోవైపు.. స్థానికులు చేతివాటం ప్రదర్శించారు. వ్యాన్ నుంచి కోళ్లను ఎత్తుకెళ్లిపోయారు. వ్యాన్ డోర్లను పగలగొట్టి మరీ స్థానిక ప్రజలు కోళ్లను ఎత్తుకెళ్లడం తీవ్ర సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియోను అక్కడే ఉన్న ఓ వ్యక్తి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

దట్టమైన పొగమంచు కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం ఉదయం పలు వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. అయితే ఆ వాహనాల్లో కోళ్ల లోడ్‌తో వెళ్తున్న ఓ ట్రక్కు కూడా ఉంది. అయితే అది గమనించిన వాహనదారులు, స్థానికులు ఆ ట్రక్కులో ఉన్న కోళ్లను తాళాలు పగలగొట్టి మరీ ఎత్తుకెళ్లడం సంచలనంగా మారింది. ఇక కొందరు అయితే ఒకేసారి నాలుగైదు కోళ్లను చేతిలో పట్టుకుని పారిపోయారు. మరికొందరు ఏకంగా సంచుల్లో వేసుకుని అక్కడి నుంచి జారుకున్నారు. అయితే అక్కడే ఉన్న ఆ ట్రక్కు డ్రైవర్.. తన వాహనం నుంచి కోళ్ళ ఎత్తుకెళ్లద్దని వారికి విజ్ఞప్తి చేసినా.. ఎవరూ వినలేదు. అయితే ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఓ వ్యక్తి తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆగ్రా నుంచి కాస్గంజ్‌కు వెళ్తున్న ఓ కోళ్ల ట్రక్కు ఢిల్లీ సమీపంలోని జర్నా నాలా వద్ద దట్టమైన పొగమంచు కారణంగా ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో కోళ్లను తరలించే ట్రక్కు ఉంది. దాని డ్రైవర్ సునీల్ కుమార్ గాయపడగా.. తనను కాపాడాలని కేకలు వేశాడు. అయితే అది పట్టించుకోని స్థానికులు ఆ ట్రక్కులో ఉన్న కోళ్లను వాహనదారులు, స్థానికులు ఎగబడి మరీ ఎత్తుకెళ్లారు. అయితే రూ.2.5 లక్షల విలువ చేసే కోళ్లు ఉన్నాయని డ్రైవర్ సునీల్ కుమార్ తెలిపాడు. ఈ ఘటనతో తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని డ్రైవర్ వాపోయాడు. ఈ ఘటనతో సమీపంలో ఉన్న జేవార్ పోలీస్ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# దేశంలో 109 కి చేరిన జేఎన్ 1 వేరియంట్..



దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకూ తీవ్రంగా వ్యాప్తి చెందుతోంది. కొత్తగా దేశంలో 529 కొవిడ్ కేసులు బయటపడినట్లు కేంద్రం తెలిపింది. కరోనా ధాటికి మరో ముగ్గురు బలయ్యారు. ఇక జేఎన్ 1 వేరియంట్ కూడా దేశంలో వేగంగా విజృంభిస్తోంది. ఇప్పటికే దేశంలో 109 జేఎన్ 1 కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది.

దేశంలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటివరకు దేశంలో మొత్తం 109 జేఎన్ 1 సబ్ వేరియంట్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరోవైపు.. గత 24 గంటల్లో దేశంలో 529 కరోనా కేసులు వెలుగు చూసినట్లు తెలిపింది. కొవిడ్ బారిన పడి మరో ముగ్గురు మృత్యువాత పడినట్లు పేర్కొంది. ఈ కొత్త కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 4093 కి చేరినట్లు వివరించింది. ఇక కరోనాతో చనిపోయిన ముగ్గురిలో ఇద్దరు కర్ణాటకకు చెందిన వారు కాగా.. మరొకరు గుజరాత్‌కు చెందిన వారిగా గుర్తించారు.


కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 ఇప్పటివరకు దేశంలోని 7 రాష్ట్రాల్లో వెలుగుచూసింది. ప్రస్తుతం దేశంలో 109 కేసులకు పెరిగాయి. ఇందులో అత్యధికంగా గుజరాత్‌లో నమోదయ్యాయి. గుజరాత్‌లో జేఎన్ 1 వేరియంట్‌కు సంబంధించిన 34 కేసులు వెలుగు చూశాయి. ఇది కాకుండా గోవాలో 18, కర్ణాటకలో 8, మహారాష్ట్రలో 7, కేరళ 5, రాజస్థాన్ 5, తమిళనాడు 4, తెలంగాణ 2.. జేఎన్ 1 వేరియంట్ కేసులు బయటపడ్డాయి. ఇక కేరళలో గత 24 గంటల్లో 353 మంది రోగులు కరోనా బారిన పడ్డారు. అయితే కేరళలో ఒక్కరోజే 495 మంది రోగులు కోలుకోవడం ఉపశమనం కలిగి స్తోంది. గత 24 గంటల్లో కర్ణాటకలో 74 మందికి, తమిళనాడులో 14 మందికి, గుజరాత్‌లో 9 మందికి కరోనా వైరస్ సోకింది.

మరోవైపు కరోనా వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో తజాగా కర్ణాటక ప్రభుత్వం కొత్త సలహా జారీ చేసింది. దీని ప్రకారం ప్రస్తుతం కరోనా సోకిన వ్యక్తులు 7 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కరోనా సోకిన వ్యక్తితో పరిచయం ఉన్న వ్యక్తుల పట్ల ఆరా తీయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక బుధవారం ఉదయం 8 గంటల వరకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వివరాలు జారీ చేసింది. దేశంలో ఇప్పటివరకు మొత్తం 4.50 కోట్ల కరోనా కేసులు నమోదయ్యాయని.. మరణాల సంఖ్య 5,33,340 కి పెరిగింది.

# కన్నడ వివాదం.. బెంగళూరులో ఉద్రిక్తత

కర్ణాటకలో మరోసారి కన్నడ భాష పరిరక్షణ ఉద్యమం తలెత్తింది. అన్ని దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్ల ముందు ఉండే సైన్ బోర్డులపై కన్నడలోనే పేర్లు రాయాలని రాజధాని బెంగళూరులో కన్నడ పరిరక్షణ సంఘాల నేతలు రెచ్చిపోయారు. నేమ్ బోర్డులను చించేసి.. హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలపై దాడులకు దిగారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటకలో మరో వివాదం చెలరేగింది. అన్ని దుకాణాల ముందు ఉండే సైన్ బోర్డులపై కన్నడ భాషనే ఉపయోగించాలనే డిమాండ్ వెల్లువెత్తింది. ఈ క్రమంలోనే స్పందించిన బెంగళూరు కార్పొరేషన్.. అందరు దుకాణదారులకు ఆదేశాలు జారీ చేసింది. నిర్ణీత గడువులోగా దుకాణాల ముందు ఉండే నేమ్ బోర్డులపై కన్నడ భాషలో పేర్లు రాయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే కొందరు కన్నడ పరిరక్షణ సంఘాల నేతలు హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఉన్న బోర్డులను ధ్వంసం చేయడం, తొలగించడం చేస్తున్నారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాజధాని బెంగళూరు తీవ్ర ఆందోళనలు, నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అన్ని దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు తమ సైన్ బోర్డుల్లో స్థానిక కన్నడ భాషనే ఉపయోగించాలని ఇటీవలే బృహత్ బెంగళూర్ మున్సిపాలిటీ పాలికే ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో బెంగళూరులో కన్నడ రక్షా వేదికకు చెందిన కార్యకర్తలు ఓ హోటల్‌ను ధ్వంసం చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. కన్నడ రక్షా వేదిక కార్యకర్తలను అడ్డుకున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వ తేదీలోగా బెంగళూరు నగరంలోని వాణిజ్య సంస్థలు, హోటళ్లు, రెస్టారెంట్లు.. తమ నేమ్ బోర్డులపై 60 శాతం కన్నడ భాషను ఉపయోగించాలని ఇటీవలె బృహత్ బెంగళూర్ మున్సిపాలిటీ పాలికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. లేని పక్షం లో ఆ దుకాణం ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామ ని.. ఆపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుం టామని హెచ్చరికలు జారీ చేసింది. గతంలో ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు ప్రస్తుత సీఎం సిద్ధ రామయ్య కన్నడ భాషను బాగా ప్రమోట్ చేసే వారు. కర్ణాటకలో నివసించేవారు ఎక్కువగా కన్నడ భాషను ఉపయోగించాలని కోరారు. కన్న డను ప్రోత్సహించేందుకు ఏర్పాటైన ప్రభుత్వ యంత్రాంగం ఆరు నెలల్లోగా కన్నడ నేర్చుకోవాలని బ్యాంకు అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చింది. ఇక బెంగళూరు మెట్రో స్టేష న్లలో హిందీ పేర్లను టేప్‌తో కప్పి ఉంచడం గత కాం గ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే జరిగింది.

# వైభవంగా కృష్ణ కాంస్య విగ్రహావిష్కరణ



భారతీయ సినీ పరిశ్రమకి అపూర్వమైన సేవలు అందించిన పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో అత్యంత ఘనంగా జరిగింది. కృష్ణ మనవడు ఘట్టమనేని జయకృష్ణ విగ్రహాన్ని ఆవిష్క రించారు.కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరి రావు, నిర్మాత అశ్వినిదత్, సినీ, రాజకీయ ప్రము ఖులు, సూపర్ స్టార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హీరో జయకృష్ణ మాట్లాడుతూ,'నేను ఏం చేసినా తాతయ్య నా పక్కనే ఉంటూ నడిపిస్తుంటారనిపిస్తోంది. ఆయనతో గడిపిన సమయం, ఆయన నాకు చెప్పిన మాటలు, ఎప్పుడూ గుర్తొస్తూనే ఉంటాయి. నా జీవితంలో మరో ముఖ్యమైన వ్యక్తి మా బాబాయ్ మహేష్ బాబు. ఆయన నాకు ఎప్పుడూ గైడెన్స్ ఇస్తారు. నేను ఆయనకి వీరాభిమానిని. చిన్నప్పటి నుంచి ఆయన సినిమాలు చూస్తూనే పెరిగాను. నిన్న ఆయన నా సినిమా ఫస్ట్ లుక్ లాంచ్ చేశారు. అది నాకు నా జీవితంలో ప్రౌడ్ మూమెంట్. మహేష్ బాబు నా ఇన్స్పిరేషన్. 40 ఏళ్ల క్రితం ఇదేరోజు 'అగ్నిపర్వతం' సినిమా రిలీజ్ అయింది. అశ్వినిదత్ ఆ సినిమాని నిర్మిం చారు. మహేష్ బాబాయ్‌ని కూడా ఆయనే లాంచ్ చేశారు. ఈ ఏడాది ఆయన నన్ను లాంచ్ చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది.





# బండ్లన్న ట్వీట్...

ప్రాచీన జపనీస్ మార్షల్ ఆర్ట్ కెంజుట్సులో అంతర్జాతీయ గౌరవం సాధించిన పవన్ కళ్యాణ్‌కు నిర్మాత బండ్ల గణేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "చరిత్రలు రాసేవాళ్లు ఉంటారొ చరిత్రనే తుడిచేసేవాడు ఒక్కరే. మార్షల్ ఆర్ట్స్‌కు పులి, పవన్ కళ్యాణ్ సారు అంటూ బండ్ల గణేష్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ అయిన 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందడం ద్వారా గొప్ప అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన క్రమశిక్షణతో సాగించిన సాధన, పరిశోధన, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ద్వారా ఆయనకు "టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే విశిష్ట బిరుదుతో సత్కారం కూడా చేయటం విశేషం. పవన్ కళ్యాణ్ బహుముఖ ప్రజ్ఞాశాలి. సినీ రంగంలో నటుడిగా చెరగని ముద్ర వేశారు. రచయితగా, దర్శకుడిగా, స్టంట్ కోఆర్డినేటర్‌గా, కొరియోగ్రాఫర్‌గా, గాయకుడిగా ఇలా పలు విభాగాల్లోనూ తన ప్రతిభను చాటుకున్నారు. అలాగే రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రజా నాయకుడిగా మన్ననలు పొందుతున్నారు. సినిమాలు, రాజకీయాల్లోకి ప్రవేశించకముందే పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణం ప్రారంభమైంది. జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థగా గుర్తింపు పొందిన సోగో బుడో కన్రి కై నుంచి పవన్ కళ్యాణ్‌కు ఐదవ డాన్ పురస్కారం లభించడం విశేషం. అలాగే టకెడా షింగెన్ క్లాన్‌లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అంతేకాదు, గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ పవన్‌ను "టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్సు అనే బిరుదుతో సత్కరించింది.

# ఇప్పటికీ బాధపడుతున్నా



తెలుగు సినీ పరిశ్రమలో గ్లామర్‌కు దూరంగా ఉండి కూడా తన సహజమైన అందం, సున్నితమైన అభినయంతో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న అరుదైన హీరోయిన్లలో లయ ఒకరు. వేణు తొట్టెంపూడి హీరోగా నటించిన 'స్వయంవరం' సినిమాతో హీరోయిన్‌గా అరంగేట్రం చేసిన లయ, తొలి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత తక్కువ కాలంలోనే వరుస అవకాశాలు అందుకుని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారు.

కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే వివాహం చేసుకుని సినిమాలకు గుడ్‌బై చెప్పిన లయ, ఆ తర్వాత అమెరికాలో స్థిరపడ్డారు. దాదాపు 18 ఏళ్ల విరామం తర్వాత మళ్లీ తెలుగు సినిమాల్లో రీఎంట్రీ ఇవ్వడం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. నితిన్ హీరోగా నటించిన ' తమ్ముడు ' చిత్రంతో లయ మళ్లీ తెరపై కనిపించారు. ఈ సినిమాలో ఆమె నితిన్ అక్క పాత్రలో నటించి, భావోద్వేగభరితమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అయితే దర్శకుడు శ్రీరామ్ వేణు తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. సినిమా ఫలితం ఎలా ఉన్నప్పటికీ, లయ రీఎంట్రీని మాత్రం ప్రేక్షకులు, సినీ వర్గాలు పాజిటివ్‌గా తీసుకున్నాయి. ఇటీవల కాలంలో తరుచూ ఇంటర్వ్యూలు ఇస్తోన్న లయ తన కెరీర్, జీవితం, రీఎంట్రీపై ఆసక్తికర విషయాలు పంచుకుంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో లయ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ' అరవింద సమేత ' సినిమాలో వచ్చిన అవకాశాన్ని వదులుకోవడమే తన కెరీర్‌లో చేసిన అతి పెద్ద తప్పు అని ఆమె ఓపెన్‌గా చెప్పేశారు. ఆ సినిమాలో జగపతి బాబు భార్య పాత్ర కోసం తనను సంప్రదించారని, కానీ అది చిన్న రోల్ అనుకుని తిరస్కరించానని లయ వెల్లడించారు. "నిజానికి కథను పూర్తిగా వినకుండానే ఆ నిర్ణయం తీసుకున్నాను. తర్వాత ఆ పాత్ర ఎంత పవర్‌ఫుల్‌దో అర్థమైంది. అప్పుడే తెలిసిందొ నేను పెద్ద తప్పు చేశానని" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



# రొమాంటిక్ టచ్

రవితేజ తన సినిమాల విషయంలో ఎంత మాత్రం గ్యాప్ రానీయడు. అనుకోకుండా ఒక్కోసారి లెక్క తప్పడం వలన, ప్రాజెక్టులు ఆలస్యమవుతూ ఉంటాయే తప్ప, తానుగా ఆలస్యం చేయడమనేది తనకి ఎంతమాత్రం అలవాటు లేని పని. నాన్చడం ఆయనకి ఎంత మాత్రం ఇష్టం ఉండదు. అందువల్లనే ఆయన నుంచి చకచకా సినిమాలు వచ్చేస్తూ ఉంటాయి. అలా ఈ సంక్రాంతికి వస్తున్న సినిమానే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా, ఈ నెల 13వ తేదీన విడుదల కానుంది. రవితేజ కథనాయకుడిగా నటించిన ఈ సినిమాలో, కథనాయికలుగా ఆషికా రంగనాథ్ – డింపుల్ హయతి అలరించనున్నారు. ఈ ఇద్దరితో కలిసి రవితేజ చేసే రొమాన్స్, ఫ్యామిలీ ఆడియన్స్ కి నచ్చేలా కామెడీ టచ్ తో నడుస్తుందని అంటున్నారు. డింపుల్ కి ఉన్న హాట్ ఇమేజ్ .. ఆషికకి గల ఫాలోయింగ్ ఈ సినిమాకి ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ ల ద్వారా మంచి మార్కులు కొట్టేసిన కిశోర్ తిరుమల ఈ సినిమాకి దర్శకత్వం వహించడం విశేషం.

'నా సామిరంగ' సినిమాలో నాగార్జున సరసన గ్లామర్ పరంగా సందడి చేసిన ఆషికా రంగనాథ్ ఆ తరువాత చేసిన సినిమా ఇది. భార్యకీ .. ప్రియురాలికి మధ్యలో నలిగిపోయే పాత్రలో రవితేజ నటన, అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందని అంటున్నారు. సంక్రాంతి సినిమా నుంచి ప్రేక్షకులు కోరుకునే అన్ని రకాల అంశాలు ఈ సినిమాలో ఉంటాయని చెబుతున్నారు. చూడాలి మరి ఈ సంక్రాంతి బరిలో ఈ సినిమా ఏ స్థాయిలో సందడి చేస్తుందో.



# ఇన్నాళ్లకు న్యాయం జరిగింది

టాలీవుడ్‌లో ఒకప్పుడు యూత్ ఐకాన్‌గా దూసుకెళ్లిన విజయ్ దేవరకొండ ఇటీవల వరుస పరాజయాలతో కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నారు. ఆశించిన స్థాయిలో సినిమాలు ఆడకపోవడం, సోషల్ మీడియాలో ట్రోలింగ్ తీవ్రత పెరగడం విజయ్ కెరీర్‌పై ప్రభావం చూపుతున్నాయి. ప్రతి సినిమా రిలీజ్ సమయంలో నెగిటివ్ క్యాంపెయిన్లు, స్టార్ రేటింగ్స్ పేరిట ముందే తీర్పులు చెప్పడం తనను మానసికంగా ఇబ్బంది పెడుతున్నాయని విజయ్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. ఇదే నేపథ్యంలో తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. తెలుగు సినిమా రంగంలో రివ్యూలు, రేటింగ్స్ అంశం కొంతకాలంగా వివాదాస్ప దంగా మారింది.

సినిమా రిలీజ్ అయ్యిందో లేదో వెంటనే మొబైల్ తీసి రేటింగ్స్ చూడటం, వాటి ఆధారంగా థియేటర్‌కు వెళ్లాలా వద్దా నిర్ణయించుకోవడం సాధారణమైపోయింది. కానీ ఈ రేటింగ్స్ వ్యవస్థే సినిమాల పాలిట శాపంగా మారుతోందని పలువురు సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా కొందరు పనిగట్టుకుని అవాస్తవాలను ప్రచారం చేయడం వల్ల నిర్మాతలు, దర్శకులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై గతంలో మంచు విష్ణు సుప్రీం కోర్టును ఆశ్రయించి తమ సినిమాపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకునే వెసులుబాటు ఇవ్వాలని కోరగా, కోర్టు అనుమతిచ్చింది. ఆ తర్వాత మరికొన్ని నిర్మాణ సంస్థలు కూడా ఇదే బాటలో నడిచాయి. తాజాగా మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకరవరప్రసాద్ గారు చిత్ర బృందం కోర్టును ఆశ్రయించడంతో, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ పోర్టల్స్‌లో రేటింగ్స్ నిలిపివేయాలంటూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఈ పరిణామంపై విజయ్ దేవరకొండ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఈ వార్త చూసిన తర్వాత ఒకవైపు సంతోషంగా ఉందొ మరోవైపు బాధ కూడా కలిగింది" అంటూ ఆయన భావోద్వేగంగా స్పందించారు. ఎంతోమంది కృషి, కలలు, పెట్టుబడిని కాపాడేందుకు ఇది కొంతవరకు ఉపయోగపడుతుందని, అయితే సినిమా రంగానికి చెందిన వారే ఇలాంటి సమస్యలను సృష్టిస్తున్నారని తెలుసుకుని బాధపడుతున్నట్లు చెప్పారు. వ్యవస్థీకృతంగా జరుగుతున్న నెగిటివ్ దాడులను గమనించానని, అప్పట్లో తన మాట ఎవరికీ వినిపించలేదని విజయ్ వాపోయారు.



# నవ్వులే నవ్వులు!

ఈ యేడాది సంక్రాంతి బరిలో దిగుతున్న అన్ని చిత్రాలు ఎంటర్ టైన్ మెంట్ ను అందించే విషయంలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. మొదటగా వచ్చిన ప్రభాస్ మూవీలోనూ కామెడీకి చోటుంది. చాలా యేళ్ళ తర్వాత ప్రభాస్ తో దర్శకుడు మారుతి కామెడీ చేయించాడు. ఇక చిరంజీవి, నయనతార జంటగా నటించిన 'మన శంకర్ వరప్రసాద్ గారు' మూవీలోనూ వినోదానికి పెద్ద పీట వేశారు. మాస్ ఆడియెన్స్ ను ఆకట్టుకునే ఫైట్స్ కూడా ఇందులో లేకపోలేదు. 13వ తేదీ వస్తున్న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా ట్రైలర్ లోనూ ఎంటర్ టైన్‌మెంట్‌కే అగ్రతాంబూలం ఇచ్చారు.తాజాగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' ట్రైలర్ కూడా అదే కోవకు చెందింది. ఈ రెండు సినిమాల ట్రైలర్ లోనూ కమెడియన్ సత్య డామినేషన్ కనిపిస్తోంది. అలానే రెండు సినిమాల్లోనూ ఇద్దరేసి హీరోయిన్లు ఉండటం మరో కామన్ థింగ్. ఇక పెళ్ళికి ఎదిగిన కొడుకు ఉన్న తండ్రి కూడా మళ్ళీ ప్రేమలో పడటం, పెళ్ళి చేసుకోవడం, పిల్లలను కనాలనుకోవడం వంటి కాన్సెప్ట్ తో ఇటీవల కొన్ని సినిమాలు వచ్చాయి. తాజా ట్రైలర్ చూస్తే ఈ సినిమాలోనూ ఆ పాయింట్ కు ప్రాధాన్యం ఇచ్చినట్టు తెలుస్తోంది.

# కలిసిరాని కోలీవుడ్

పొంగల్ సీజన్‌లో కోలీవుడ్‌లో భారీ అంచనాల మధ్య విడుదలైన పరాశక్తి సినిమా మొదటి షో నుంచే మిక్స్‌డ్ టాక్‌ను అందుకుంది. శివకార్తికేయన్ హీరోగా, సుధా కొంగర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో విలన్‌గా రవి మోహన్, కీలక పాత్రలో అథర్వ కనిపించారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన శ్రీలీలకు ఇది కోలీవుడ్‌లో తొలి సినిమా కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే కథలో నిజాయితీ ఉన్నప్పటికీ, కథనం బలహీనంగా ఉండటం, స్క్రీన్‌ప్లే లోపాలు కనిపించడం వల్ల సినిమా ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయిందనే అభిప్రాయం వినిపిస్తోంది. దీంతో 'జన నాయగన్ణ వాయిదాతో ఏర్పడిన స్పేస్‌ని ఈ మూవీ ఫిల్ చేయలేకపోయింది. ఇక శ్రీలీల కెరీర్‌ను పరిశీలిస్తే అందం ఉన్నా అదృష్టం కలిసి రాకపోవడం స్పష్టంగా కనిపిస్తుంది. తొలి సినిమా విడుదల కాకముందే వరుస అవకాశాలు దక్కించుకున్న హీరోయిన్‌గా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అందరితో నటించినప్పటి కీ, 'ధమాకా', 'గుంటూరు కారం' తర్వాత ఆమె చేసిన సినిమాలన్నీ వరుసగా పరాజయాల పాలవ్వడం అభిమానులను నిరాశపరుస్తోంది. టాలీవుడ్‌లో వరుస ఫ్లాపుల తర్వాత, కోలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకోవాలని శ్రీలీల చేసిన ప్రయత్నమే 'పరాశక్తి'. సుధా కొంగర లాంటి కంటెంట్ ఓరియెంటెడ్ దర్శకురాలి సినిమాలో అవకాశం రావడంతో, ఈ సినిమా తన కెరీర్‌ను మలుపు తిప్పుతుందనే నమ్మకం ఆమెతో పాటు అభిమానుల్లోనూ ఉంది. ఈ పాత్ర కోసం లుక్‌ను పూర్తిగా మార్చుకోవడం, యాక్టింగ్‌పై మరింత ఫోకస్ పెట్టడం వంటి ప్రయత్నాలు చేసినా ఫలితం మాత్రం ఆశించినట్లుగా రాలేదని టాక్. ముఖ్యంగా సుధా కొంగర సినిమాల్లో హీరోయిన్లు చాలా పవర్‌ఫుల్‌గా కనిపిస్తారనే పేరు ఉండగా 'రత్నమాల' పాత్రలో శ్రీలీల అంత ప్రభావం చూపలేకపోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.





# పాజిటివ్ టాక్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. భారీ అంచనాల నడుమ తెరకెక్కిన ఈ సినిమాను దర్శకుడు అనిల్ రావిపూడి పూర్తిస్థాయి కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. చిరంజీవికి జోడీగా లేడీ సూపర్‌స్టార్ నయనతార నటించగా, వెంకటేష్ ప్రత్యేక కేమియో సినిమాపై ఉన్న క్రేజ్‌ను మరింత పెంచింది. ఆదివారం రాత్రి జరిగిన ప్రీమియర్ షోలతోనే సినిమాకు పాజిటివ్ టాక్ మొదలైంది. ముఖ్యంగా చిరంజీవి వింటేజ్ ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్, డైలాగ్ డెలివరీ అభిమానులను ఫుల్‌గా అలరిస్తున్నాయని టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి మార్క్ కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుండగా, వెంకటేష్ కేమియో సీన్స్ థియేటర్లలో విజిల్స్ వేయిస్తున్నాయని రివ్యూలు చెబుతున్నాయి. నయనతార పాత్రకు సరైన వెయిటేజ్ ఇవ్వడం కూడా సినిమాకు ప్లస్ పాయింట్‌గా మారింది.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.